AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com




akshithanews | akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 92 | శుక్రవారం 10, జనవరి 2025 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | ఉత్తరాంధ్ర | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

# "భూభారతి"కి ఓకే

## గవర్నర్ ఆమోదముద్ర

త్వరలోనే చట్టం అమల్లోకి

ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు

రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

చారిత్రాత్మకమైన భూ భారతి చట్టాన్ని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదించిన నేపథ్యంలో వీలైనంత త్వరలో ఈ చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగింది.

వార్త 8లో





## ఏసీబీ విచారణకు హాజరైన మాజీ మంత్రి కేటీఆర్

వార్త 2లో



## మాజీ మంత్రి హరీశ్‌రావు గృహ నిర్బంధం

వార్త 2లో

## తిరుపతి ఘటనలో నిర్లక్ష్యానికి మూల్యం

- డీఎస్పీ రమణకుమార్...గోశాల డైరెక్టర్ హరనాథ్‌రెడ్డిలపై వేటు
- ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి, సీఎస్‌వో శ్రీధర్‌ల బదిలీ
- ఇవో సహా అధికారుల తీరుపై సిఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం

తిరుపతి తొక్కిసలాట ఘటనకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై తితిదే పరిపాలన భవనంలో సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడారు.



వార్త 2లో



## ఫార్ములా కేసులో ముగిసిన కేటీఆర్ విచారణ

- ఆరున్నర గంటలపాటు విచారించిన అధికారులు
- నిధుల మళ్లింపుపై ముగ్గురు అధికారుల ఆరా
- విచారణ సమయంలో హాజరైన అడ్వకేట్ రామచంద్రరావు
- రేవంత్ ప్రశ్నలనే ఎసిబి అడిగిందన్న కేటీఆర్

వార్త 2లో



## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

వార్త 2లో



## సుప్రీంలో కేటీఆర్‌కు చుక్కెదురు

వార్త 2లో

క్వాష్ పిటిషన్ అత్యవసర విచారణకు నో

15న విచారిస్తామన్న చీఫ్ జస్టిస్ ఖన్నా

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో ఊరట లభించలేదు. ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌ను శుక్రవారం విచారణకు తీసుకునేందుకు చీఫ్ జస్టిస్ నిరాకరించారు. ఈనెల 15న సుప్రీంలో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుగనుంది. 15వ తేదీన విచారణకు లిస్ట్ చేసినందున అదే రోజు విచారిస్తామని సీజే స్పష్టం చేశారు.

## 13 నుంచి సిఎం రేవంత్ విదేశీ పర్యటన

### అనుమతించిన ఎసిబి కోర్టు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు తెలంగాణ ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. జనవరి 13 నుంచి 23 వరకు విదేశీ పర్యటనకు వెళ్లేందుకు కోర్టు అనుమతించింది. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి తన పాస్‌పోర్టును కోర్టుకు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కోర్టును అభ్యర్థించారు. బ్రిస్బేన్, దావోస్, ఆస్ట్రేలియా, సింగపూర్, స్విట్జర్లాండ్ పర్యటనలకు వెళ్లాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. ఇందుకోసం ఆరు నెలల పాటు తన పాస్‌పోర్టు ఇవ్వాలని కోరారు. రేవంత్ రెడ్డి అభ్యర్థనను అంగీకరించిన న్యాయస్థానం.. జులై 6లోగా పాస్‌పోర్టును తిరిగి అప్పగించాలని ఆదేశించింది.





## మోహన్‌బాబుకు సుప్రీంలో ఊరట

వార్త 2లో



## ఢిల్లీ ఎన్నికల్లో ఒక్కస్థానం నుంచే పోటీ చేస్తున్నా : కేజ్రీవాల్

వార్త 2లో

## లగచర్ల దాడి కేసులో.. సురేష్‌కు బెయిల్

హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల కేసులో ప్రధాన నిందితుడు సురేష్ కు బెయిల్ వచ్చింది. నాంపల్లి కోర్టు సురేష్ కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ.50వేల పూచికత్తు సమర్పించాలని తెలిపింది.



## ఆప్ పాలనకు చరమ గీతం పాడాలి

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) పాలనకు చరమ గీతం పాడాలని బీజేపీ కృత నిశ్చయంతో ఉంది. ఆ క్రమంలో బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందులోభాగంగా పార్టీ సందేశాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకు వెళ్లాలని నిర్ణయించింది. దీంతో ఈ రోజు.. అంటే గురువారం సాయంత్రం 4.00 గంటలకు ఢిల్లీ ఎన్నికల కోసం.. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులతో బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశమయ్యారు. పార్టీ గెలుపు వ్యూహాలపై వారితో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈ సందర్భంగా చర్చిస్తున్నారు. ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, సునీల్ బన్సాల్ సహా ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు. ఢిల్లీలో బీజేపీ అధికారానికి దూరమై రెండు దశాబ్దాలు దాటింది. నాటి నుంచి ఢిల్లీలో అధికారం అందుకోవాలని ఆ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది.



# మాజీ మంత్రి హరీశ్‌రావు గృహ నిర్బంధం

## కోకాపేటలోని ఆయన గృహం వద్ద భారీగా మోహరించిన పోలీసులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ నిర్బంధాలు కొనసాగిస్తున్నది. అక్రమ కేసులు, ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు విధిస్తూ ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకోవాలని చూస్తున్నది. ఇందులో భాగంగా సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావును పోలీసులు గృహ నిర్బంధం చేశారు. గురువారం ఉదయంమే కోకాపేటలోని ఆయన నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఇంట్లో నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. హరీశ్‌రావును కలవడానికి కూడా ఎవరినీ అనుమతించడం లేదు. ఫార్ములా–ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నేతలను పోలీసులు హౌస్ అరెస్టులు చేస్తున్నారు. కాగా, ఏసీబీ విచారణకు న్యాయవాదితో వెళ్లేందుకు హైకోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం కేటీఆర్ వెంట న్యాయవాదిని అనుమతించకపోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. కేటీఆర్‌ను విచారించే ఏసీబీ కార్యాలయంలో దర్యాప్తు గదికి పకనే ఉన్న గ్రంథాలయ గదిలో న్యాయవాది ఉండేందుకు అనుమతించాలని స్పష్టం చేసింది. దర్యాప్తు ప్రక్రియను ఆడియో, వీడియో రికార్డింగ్ చేయాలన్న ప్రతిపాదన పట్ల సానుకూలంగా స్పందించలేదు. గురువారం జరిగే విచారణ తీరును బట్టి అవసరమైతే పిటిషనర్ మళ్లీ కోర్టుకు రావచ్చని తెలిపింది. ఈ మేరకు జస్టిస్ కే లక్ష్మణ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 6న ఏసీబీ దర్యాప్తుకు న్యాయవాదిని వెంటబెట్టుకుని వెళ్తే పోలీసులు అనుమతించకపోవడాన్ని సవాలు చేస్తూ కేటీఆర్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం భోజన విరామ సమయంలో హైకోర్టు అత్యవసర విచారణ జరిపింది.

# ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

## ముగ్గురు నక్సల్స్ హతం

**ఛత్తీస్‌గఢ్, అక్షిత ప్రతినిధి :**

ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. సుక్మా జిల్లాలో బీజాపూర్ సరిహద్దు వద్ద భద్రతా బలగాలు, నక్సలైట్ల కు మధ్య గురువారం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. భద్రతా సిబ్బంది గురువారం ఉదయం సుక్మా–బీజాపూర్ సరిహద్దులోని అటవీప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో అక్కడ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు నక్సలైట్లు హతమయ్యారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చావన్ తెలిపారు. కాగా, మూడు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడిన విషయం తెలిసిందే. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులకు పేలుళ్లకు పాల్పడ్డారు. బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు మావోయిస్టులు పాల్పడ్డారు. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది డీఆర్‌జీ జవాన్లు ఉన్నారు. ఈ దుశ్చర్యలో 8 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి.

# ఢిల్లీ ఎన్నికల్లో ఒక్కస్థానం నుంచే పోటీ చేస్తున్నా : కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయాలు వేడెక్కాయి. మరో నెల రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో.. అధికార, విపక్ష పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ రెండు స్థానాల నుంచి పోటీ చేస్తున్నారంటూ బీజేపీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. న్యూ ఢిల్లీతోపాటు మరో స్థానం నుంచి కేజ్రీ పోటీ చేయబోతున్నారంటూ బీజేపీ నేతలు పేర్కొంటున్నారు. ఈ ఆరోపణలపై కేజ్రీవాల్ తాజాగా స్పందించారు. బీజేపీ నేతల ఆరోపణలను ఖండించారు. తాను కేవలం ఒక్క స్థానం నుంచే పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా, న్యూ ఢిల్లీ స్థానం నుంచి కేజ్రీ వరుసగా నాలుగోసారి పోటీకి సిద్ధమయ్యారు. ఈ స్థానం నుంచి కేజ్రీవాల్‌పై బీజేపీ తరపున మాజీ ఎంపీ పర్వేశ్ వర్మ, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ పోటీ చేస్తున్నారు. మరోవైపు 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు 67, 62 స్థానాలతో ఆప్ క్లీన్ స్వీప్ చేసింది. హ్యాట్రిక్ విక్టరీతో మూడోసారి అధికారంలోకి రావాలని ఆ పార్టీ భావిస్తున్నది. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

# సుప్రీంలో కేటీఆర్‌కు చుక్కెదురు

## క్వాష్ పిటిషన్ అత్యవసర విచారణకు నో

## 15న విచారిస్తామన్న చీఫ్ జస్టిస్ ఖన్నా

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో ఊరట లభించలేదు. ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌ను శుక్రవారం విచారణకు తీసుకునేందుకు చీఫ్ జస్టిస్ నిరాకరించారు. ఈనెల 15న సుప్రీంలో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుగనుంది. 15వ తేదీన విచారణకు లిస్ట్ చేసినందున అదే రోజు విచారిస్తామని సీజే స్పష్టం చేశారు. అప్పటి దాకా కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు... కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన విషయం తెలిసిందే. అలాగే మధ్యంతర ఉత్తర్వులను కూడా హైకోర్టు కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో కేటీఆర్ పిటిషన్‌ను దాఖలు చేశారు. అత్యవసరంగా విచారణకు తీసుకోవాలని కేటీఆర్ తరపు న్యాయవాదులు కోరినప్పటికీ సుప్రీం కోర్టు సీజేఐ నిరాకరించారు. హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన వెంటనే సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. అయితే దాన్ని అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదంటూ 15 విచారణ జరుపుతామంటూ ఆరోజు లిస్ట్ చేశారు. అయితే ఈరోజు కేటీఆర్ తరపు న్యాయవాదులు సీజేఐ ధర్మాసనం ముందు హాజరై.. ఇది చాలా సున్నితమైన అంశమని.. కేటీఆర్ అరెస్ట్ అయ్యే అవకాశం ఉన్నందున్న ఈరోజు లేదా రేపు విచారణ జరపాలని కేటీఆర్ న్యాయవాదు కోరారు. అయితే ఇది అంత అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడుతూ ఈనెల 15న విచారణకు లిస్ట్ చేసినందున ఇక ఆరోజే విచారస్తామని సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.

# మోహన్‌బాబుకు సుప్రీంలో ఊరట

## బెయిల్ విచారణ ముగిసేవరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సినీనటుడు, దర్శక, నిర్మాత మంచు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ముందస్తు బెయిల్ పై విచారణ జరుగుతోందని, ఆ విచారణ ముగిసేంతవరకు మోహన్‌బాబును అరెస్ట్ చేయవద్దని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. జర్నలిస్టుపై దాడి కేసులో మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు నమోదైంది. ఈ కేసుపై ముందస్తు బెయిల్ మంజూరుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. దీంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై గురువారం జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో మోహన్‌బాబు ముందస్తు బెయిల్‌పై విచారణ పూర్తయ్యే వరకు ఆయనను అరెస్టు చేయవద్దంటూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. మోహన్ బాబు బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. జర్నలిస్ట్ పై దాడి కేసులో ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వడానికి తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ మెహన్ బాబు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. తన వయసు 78 ఏళ్లని, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నానని అందుచేత తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో సుప్రీం కోర్టు నుంచి తనకు సానుకూల తీర్పు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చింది.

# ఏసీబీ విచారణకు హాజరైన మాజీ మంత్రి కేటీఆర్

## ఫార్ములా–ఈ కారు రేసు ఒక్క రూపాయి అవినీతి జరగలేదు

## రేవంత్‌రెడ్డి హామీలపై నిరంతరం నిలదీస్తాం : కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఫార్ములా–ఈ కారు రేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. మాజీ ఏఏజీ, న్యాయవాది రామచంద్రరావుతో కలిసి కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు వెళ్లారు. అంతకుముందు నందినగర్‌లోని తన నివాసంలో లీగల్ టీమ్‌తో చర్చించారు. అందేవిధంగా ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. కాగా, కేటీఆర్ ఏసీబీ విచారణకు వెళ్తుండటంతో పార్టీ శ్రేణులు, నాయకులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ బిడ్డగా, తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఒక కార్యకర్తగా, కేసీఆర్ సైనికుడిగా స్వచ్ఛమైన మనసుతో, నిర్మలమైన హృదయంతో మరోసారి చెబుతున్నా.. తెలంగాణ ప్రతిష్ట పెంచడానికి, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయం చేయడానికి, హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలపడానికి రాష్ట్ర మంత్రిగా ఎన్నో ప్రయాత్నాలు చేశానన్నారు. అవి ఫలించి హైదరాబాద్, తెలంగాణ భారత దేశంలోనే ఒక ప్రధానమైన నగరంగా ప్రపంచ దృష్టిని ఆకర్షించే స్థాయికి తీసుకొచ్చేలా పనిచేశాం. తొమ్మిదిన్నర పదేండ్ల తమ ప్రభుత్వంలో మా బావమర్దులకు రూ.11 వందల 37 కోట్ల కాంట్రాక్టులు ఇచ్చే దౌర్భాగ్యపు పని చేయలేదని తెలిపారు. మంత్రిగా నేను మంత్రిమండలిలో కూర్చుని నా కొడుకు కంపెనీలకు కాంట్రాక్టులు ఇచుకోలేదని పేర్కొన్నారు. కాంట్రాక్టులు ఇచ్చి ప్రతిఫలంగా ల్యాండ్‌క్రూజర్ కొనుక్కోలేదు. ఆ పనులు రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు చేశారన్నారు. ఆ చావు తెలివితేటలు, అవినీతి తెలివితేటలు వాళ్లకే ఉన్నాయని పేర్కొన్నారు. నేను రూ.55 లక్షతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి పోయి దొరికిపోయిన దొంగను కూడా కాదని తెలిపారు. నేను నిఖార్సయిన తెలంగాణ బిడ్డఅని తేల్చిచెప్పారు. ఏ పనిచేసినా తెలంగాణ కోసం, హైదరాబాద్ ప్రతిష్టను పెంచడానికి చేశానని తెలిపారు. అరపైసా అవినీతి చేయలేదని, చేయబోను అని అన్నారు. కొంత మంది అర్థమై కానివాళ్లు, తెలిసీ తెలియని వాళ్లు, ఏదో కొంత బురదజల్లి తాత్కాలికంగా మీడియా మేనేజ్‌మెంట్ ద్వారా రాజకీయ పబ్బం గడుపుకోవాలనుకునే కాంగ్రెస్ వాళ్లకు చెప్పేదొకటే.. నిజం నిలకడమీద తెలుస్తుందన్నారు. మీరు ఇవ్వాళ జల్లే బురద నన్నుగానీ, మా పార్టీని కానీ ఎట్టి పరిస్థితుల్లో మాదృష్టిని మరల్చలేదన్నారు. మేము మాట్లాడుతూనే ఉంటాం. కొట్లాడుతూనే ఉంటాం. గత ఏడాది కాలంగా విద్యుత్ చార్జీలు పెంచొద్దని కొట్లాడింది బీఆర్ఎస్. లగచర్లలో రైతులను జైల్లో పెడితే అడ్డుకున్నది బీఆర్ఎస్. హైడ్రా పేరుతో ఇండ్లు కూలగొడితే అడ్డుకున్నది బీఆర్ఎస్. ఆరు గ్యారంటీలను అమలు చేయకపోతే అడుగడుగునా నిలదీసింది కేసీఆర్ బృందం. మా దృష్టిని మేం మరల్చం. నామీద కేసుపెట్టి నన్నేదో చేసి దానివల్ల మా పార్టీ క్యాడర్‌ను, నాయకత్వాన్ని నువ్వు దారి మళ్లింపు, దృష్టి మళ్లింపు దిశగా ప్రయత్నం చేస్తానని అనుకుంటున్నవ్ రేవంత్ రెడ్డి. అది నీవల్ల కాదు. ముమ్మాటికీ నువ్విచ్చిన 420 హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటాం. ఇదే కాదు ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటాం. న్యాయస్థానాలపై, ఈ దేశంలోని చట్టాల మీద, భారత రాజ్యాంగంపై మాకు సంపూర్ణ గౌరవం, విశ్వాసం ఉన్నది. నువ్వు ఏ ప్రశ్నలన్నా అడుగు సమాధానం మావద్ద ఉంది. ఎందుకంటే మేం నిజాయితీగా ఉన్నాం. నీలాగా లుచ్చా పనులు చేయలేదు, తుచ్ఛపు పనులు చేయలేదు. చేయబోము. నికార్సయిన తెలంగాణ బిడ్డగా.. కేసీఆర్ రక్తం పంచుకుని పుట్టిన కొడుకుగా చెబుతున్నా.. తెలంగాణ కోసం అవసరమైతే చస్తాను తప్ప ఇలాంటి లుచ్చాల ముందు తల వంచను. తప్పకుండా కొట్లాడుతూనే ఉంటా. పోరాడుతూనే ఉండా. తెలంగాణ జయించేదాకా, కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి తెలంగాణ బయటకు వచ్చేదాకా కొట్లాడుతూనే ఉంటా'నని కేటీఆర్ స్పష్టం చేశారు.

# తిరుపతి ఘటనలో నిర్లక్ష్యానికి మూల్యం





## డిఎస్పీ రమణకుమార్...గోశాల డైరెక్టర్ హరనాథ్‌రెడ్డిలపై వేటు

## ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి, సీఎస్‌వో శ్రీధర్‌ల బదిలీ

## ఇవో సహా అధికారుల తీరుపై సిఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం

**తిరుపతి, అక్షిత ప్రతినిధి :**

తిరుపతి తొక్కిసలాట ఘటనకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై తితిదే పరిపాలన భవనంలో సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడారు. 'డీఎస్పీ రమణ కుమార్ బాధ్యత లేకుండా పనిచేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన రమణ కుమార్, గోశాల డైరెక్టర్ హరనాథ్‌రెడ్డిని సస్పెండ్ చేశాం. ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి, సీఎస్‌వో శ్రీధర్‌ను తక్షణమే బదిలీ చేస్తున్నాం. ఘటనపై న్యాయ విచారణ జరిపిస్తాం అని ప్రకటించారు. తితిదే ద్వారా మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తాం. మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇస్తాం. తిమ్మక్క, ఈశ్వరమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. వారికి రూ.5 లక్షల చొప్పున సాయం చేస్తాం. గాయపడిన 33 మందికి ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున పరిహారం అందిస్తాం. బాధలో ఉన్నప్పటికీ స్వామివారి దర్శనం చేసుకోవాలనే సంకల్పం వారిలో ఉంది. 35 మందికి శుక్రవారం వైకుంఠ ద్వార దర్శనం చేయిస్తాం' అని చంద్రబాబు తెలిపారు. ఇకపోతే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి టోకెన్ల జారీ కౌంటర్ల వద్ద జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది.. ఈ ఘటనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జీర్ణించుకోలేకపోతున్నారు.. ఘటనపై ఆరా తీసినప్పటి నుంచి సమీక్ష సమావేశం వరకు అధికారులపై తీవ్రస్థాయిలో మండిపడుతూనే ఉన్నారు.. టోకెన్ల కోసం వచ్చి తొక్కిసలాటలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం.. ఇంకా కొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతుండగా.. బాధితులను పరామర్శించిన సీఎం చంద్రబాబు.. ఆ తర్వాత టీటీడీ పరిపాలన భవనంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. తొక్కిసలాట ఘటనతో పాటు రేపటి వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై కూడా చర్చించినట్టుగా తెలుస్తుండగా.. ఈ సమావేశంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అడిషనల్ ఈవో వెంకన్న చౌదరీ, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరులు, ఎస్పీ సుబ్బారాయుడు, మంత్రులు సత్యకూమార్, నిమ్మల, ఇతర అధికారులు పాల్గొన్నారు.. తొక్కిసలాట సహా జరిగిన ఘటనలపై 40 నిమిషాలకుపైగా చర్చించారు..అయితే, టీటీడీ ఉన్నాధికారుల తీరుపై చంద్రబాబు నాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు .. సమీక్షలో టీటీడీ ఈవోపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.. అజాగ్రత్తగా ఉండడం వల్లే ఇంతటి దుర్ఘటన జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు.. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)ని ప్రక్షాళన చేస్తానన్న నమ్మకంతోనే ప్రజలు మాకు ఓట్లు వేశారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయబోమన్నారు.. అసలు దర్శన టోకన్ల కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఎందుకు పెట్టలేదు..? అని సమావేశంలో నిలదీశారు.. మరోసారి ఇలాంటి ఘటనలు జరిగితే ఏ మాత్రం సహించేది లేదని వార్నింగ్ ఇచ్చారు.

# ఫార్ములా కేసులో ముగిసిన కేటీఆర్ విచారణ

## ఆరున్నర గంటలపాటు విచారించిన అధికారులు

## నిధుల మళ్లింపుపై ముగ్గురు అధికారుల ఆరా

## విచారణ సమయంలో హాజరైన అడ్వకేట్ రామచంద్రరావు

## రేవంత్ ప్రశ్నలనే ఎసిబి అడిగిందన్న కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు హాజరు కాగా..దాదాపు ఆరున్నర గంటలపాటు ఎసిబి అధికారులు చేసిన విచారణ ముగిసింది. ఫార్ములా కేసులో నిధుల మళ్లింపుపై కేటీఆర్‌ను విచారించేం దుకు ఏసీబీ అధికారులు ఆయనను నడిపించి విచారణ కోసం తీసుకొచ్చారు. ఈ కేసు దర్యాప్తు అధికారి డీఎస్పీ మజీద్ ఖాన్.. కేటీఆర్‌ను విచారించారు. ఈ విచారణను జాయింట్ డైరెక్టర్ రితిరాజ్ పర్యవేక్షించారు. విచారణను వేరే గది నుంచి చూసేందుకు కేటీఆర్ న్యాయవాది రామచంద్రరావును అనుమతించారు. ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరుకావాలని ఏసీబీ అధికారులు సూచించారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో పెద్ద మొత్తంలో నిధుల చెలామణీ, అన్యాయంగా ఆర్థిక లావాదేవీలు జరగడం వివాదంగా మారింది. ఈ వివాదంలో కేటీఆర్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో విచారణకు ఎప్పుడు పిలిచినా కూడా రావాలని ఏసీబీ తెలుపగా, కేటీఆర్ వస్తానని చెప్పారు. కేటీఆర్‌కు ఈ కేసులో అనేక ఆరోపణలు వచ్చాయి, అవి నిరూపించ డానికి ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. గత కొన్ని రోజులుగా ఈ కేసు చుట్టూ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కేటీఆర్‌ను ముగ్గురు ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. అరవింద్ కుమార్, దానకిషోర్ ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఈ విచారణ జరిగింది. ఫార్ములా ఈ కార్ రేసింగ్ ప్రాజెక్టులో నియమాలను ఉల్లంఘించి రూ.55 కోట్లు ఎఫ్‌ఈవోకు బదిలీ చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ అంశంపై ఏసీబీ కేటీఆర్‌ను విచారించింది. అయితే కేటీఆర్ విచారణ సందర్భంగా న్యాయవాదికి అనుమతి ఇవ్వాలని హైకోర్టు ఇప్పటికే ఆదేశించింది. ఈ ఆదేశం ప్రకారం కేటీఆర్ విచారణను అనుసరించి, న్యాయవాది లైబ్రరీలో కూర్చోవడం ద్వారా ఏసీబీ చర్యలు తీసుకుంది. కేటీఆర్–న్యాయవాది సంభాషణలకు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ విచారణ తర్వాత కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసేందుకు ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ఆఫీస్‌లో విచారించారు. ఆయనను ప్రధాన నిందితుడిగా పేర్కొనడం, స్టేట్‌మెంట్ రికార్డు చేయడం తదితర చర్యలు తీసుకున్నాయి. దీంతో ఈ కేసు విషయంలో తర్వాత ఎలాంటి పరిణామాలు ఉంటాయేనని రాజకీయ వర్గాలతోపాటు అనేక మంది ఆసక్తితో ఉన్నారు. ఏసీబీ విచారణ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'పూర్తి స్థాయిలో ఏసీబీ విచారణకు సహకరించా. నాకున్న అవగాహన మేరకు ఏసీబీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పా. విచారణకు ఎప్పుడు పిలిచినా, ఎన్ని సార్లు పిలిచినా వచ్చి సహకరిస్తానని చెప్పా. మళ్లీ ఎప్పుడు పిలుస్తారో తెలియదు. ఇది ఒక చెత్త కేసు. రాజకీయ ఒత్తిడితో మీరు ఏం చేస్తున్నారో కూడా మీకే తెలియడంలేదు, పూర్తిగా అసంబద్ధమైన కేసు అని అధికారులకు చెప్పాను. నాలుగైదు ప్రశ్నలనే 40 రకాలుగా అడిగారు.. కొత్తగా అడిగిందేమీ లేదు. పైసలు పంపాను అని నేనే చెబుతున్నాను.. డబ్బులు వచ్చాయని వాళ్ళు చెబుతున్నారు. ఇందులో అవినీతి ఎక్కడ జరిగిందని అడిగా' అని కేటీఆర్ తెలిపారు. కేటీఆర్ మీడియాతో మాట్లాడుతుండగా డీసీపీ విజయ్‌కుమార్ అభ్యంతరం తెలిపారు. మీడియాతో మాట్లాడితే భయమెందుకని కేటీఆర్.. డీసీపీని ప్రశ్నించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతుందని, ఇక్కడ మీడియా సమావేశం పెట్టవద్దని సూచించారు. పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టుకోవాలన్నారు. మీడియా ప్రతినిధులను పోలీసులు తోసేయడంతో... కేటీఆర్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే పలు రకాల ప్రశ్నలనే 40 విధాలుగా అడిగారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అధికారులు అడిగిన ప్రశ్నలకు తాను చెప్పాల్సినది చెప్పినట్లు కేటీఆర్ తెలిపారు. అంతేకాదు ఈ కేసు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, రేవంత్ చెప్పిన ప్రశ్నలనే అధికారులు అడిగారని కేటీఆర్ అన్నారు. మరోవైపు కేటీఆర్ విచారణ నేపథ్యంలో అరెస్ట్ అవుతారా అని బీఆర్ఎస్ వర్గాలు భయాందోళన చెందాయి.

# నైపుణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేయాలి

### రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### -టేకులపల్లిలో పర్యటించి డైట్ అడ్మినిస్ట్రేటివ్ భవన ఆధునీకరణ అదనపు సదుపాయాల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాలోని డైట్ కళాశాల ద్వారా నైపుణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేసి సమాజానికి అందించాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.గురువారం మంత్రి ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఏడవ డివిజన్ టేకులపల్లిలో పర్యటించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి శ్రీజతో కలిసి డైట్ అడ్మినిస్ట్రేటివ్ భవన ఆధునీకరణ అదనపు సదుపాయాల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ 70 సంవత్సరాలలో అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఆశించిన స్థాయిలో విద్యను అభివృద్ధి చేయలేక పోయామని అన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా కీలకమైందని దీనివల్ల అద్భుతమైన మార్పులు సాధ్యమవుతాయని మంత్రి తెలిపారు.జీవితంలో ఎదిగి ఒక స్థాయిలో ఉన్న ప్రతి వ్యక్తికి ఏదో ఒక దశలో ఒక ఉపాధ్యాయుడు మార్గం చూపే ఉంటారని మంత్రి అన్నారు. మనం ప్రస్తుతం మంత్రులుగా ఉన్నతాధికారులుగా ఉండటానికి మన గురువులు మూలమని అన్నారు. ప్రస్తుత డైట్ కళాశాలల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప టీచర్లుగా తయారు కావాలని మంత్రి పిలుపునిచ్చారు.నైపుణ్యత ఉన్న ఉపాధ్యాయుల కొరత ఉండటం వల్ల విద్యా ప్రాముఖ్యత ప్రమాణాలు తగ్గుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో పిల్లలకు పూర్తి పరిజ్ఞానంతో సంపూర్ణ విద్య అందించేలా డైట్ కళాశాల నుంచి ఉపాధ్యాయులు బయటకు రావాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 11 వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేశామని ప్రతి సంవత్సరం ఖాళీ అవుతున్న టీచర్ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తామని అన్నారు.డైట్ కళాశాల కాంపౌండ్ గ్రీనరీ తో పరిశుభ్రంగా ఆహ్లాదకరంగా ఉండే విధంగా తయారు చేయాలని అన్నారు.డైట్ కళాశాలలో ఎటువంటి మొక్కలు నాటాలో ప్రిన్సిపాల్ సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుని విద్యార్థుల సహకారంతో గ్రీనరీ పెంచాలని అన్నారు. ప్రజాప్రతినిధులు ఉద్యోగులు ప్రజల శ్రేయస్సు కొరకు సమన్వయంతో పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ ప్రస్తుత యువతలో ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆసక్తి వ్యక్తం చేసే వారి సంఖ్య తగ్గుతుందని ఖమ్మం డైట్ కళాశాల నుంచి అద్భుతమైన ఉపాధ్యాయులు తయారు అయ్యారని తెలిపారు.ఉపాధ్యాయ వృత్తిని ప్రోత్సహించాలంటే నాణ్యమైన ఉపాధ్యాయులను తయారు చేయాల్సిన అవసరం ఉంటుందని ఇందులో భాగంగా డైట్ కళాశాల పరిపాలన భవన ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా మంచి పరిణామం అని అన్నారు.ఖమ్మం డైట్ కళాశాల వద్ద ఏర్పాటు చేసే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో అనేక వసతులు ఉంటాయని వీటిని ఉపయోగించుకోవాలని డైట్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలని ఇక్కడ మౌళిక వసతులను వీలైనంత త్వరగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని డైట్ కళాశాల నుంచి సమాజానికి నాణ్యమైన ఉపాధ్యాయులు బయటికి రావాలని భవిష్యత్తు తరాల పిల్లలను ఉత్తమమైన పౌరులుగా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సత్యనారాయణ డిఈఓ సోమశేఖరశర్మ ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ మునిసిపల్ ఇఇ కృష్ణలాల్ ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్ అధికారులు కార్పొరేటర్లు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమాజ నిర్దేశకులుగా ఉండాలి

### డీఈఓ కె.అశోక్



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

తెలంగాణా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2025 సంవత్సరం డైరీ,క్యాలెండర్లను సూర్యాపేటలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి కె.అశోక్ తోపాటు జిల్లా విద్యా శాఖ కార్యాలయం ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రవణ్ కుమార్, సెక్టోరియల్ అధికారి యర్రంశెట్టి రాంబాబు మరియు టీయూటీఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు దామెర శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డీఈఓ అశోక్ మాట్లాడుతూ టీయూటీఎఫ్ సంఘ సభ్యులు సమాజ నిర్దేశకులుగాఉండాలని,ఉపాధ్యాయసమస్యలపరిష్కారంతోపాటుగా,ప్రభుత్వపాఠశాలల్లోవిద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కొరకు నిరంతరం వృత్తి నిబద్ధతతో విద్యా బోధన చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మాజీ రాష్ట్ర కోశాధికారి బెల్లంకొండ పర్వతాలు,రాష్ట్ర నాయకుల ధరణికోట రవి కుమార్,యర్రంశెట్టి చలమంద రావు,సూర్యాపేట జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు మామిడి అరవిందు,కస్తూరి కిషన్ ప్రసాద్ మరియు జిల్లా నాయకులు కటకం నరసింహ స్వామి,మహ్మద్ షఫి,దంతాల జవహర్,నోముల వెంకన్న,తాటిపాముల శ్రీనివాస చారి,గన్న శ్రీనివాస్,అక్కినపల్లి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ మంచి ఆరోగ్యం బిగ్ టీవీ లక్ష్యం

### - ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

### మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య శ్రీనివాస్,




**అక్షిత ప్రతినిధి ఆర్మూర్,:**

ఆర్మూర్ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్పర్సన్ లావణ్య శ్రీనివాస్ అన్నారు.బిగ్ టీవీ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం నిరుపేదలకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ మహిళ సంఘభవనంలో బిగ్ టివి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్పర్సన్ లావణ్య శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగపరచుకోవాలని చెప్పారు.బిగ్ టీవీ ఛానల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా హెల్త్ క్యాంపు అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా బిగ్ టివి యాజమాన్యానికి, మెడికవర్ వైద్య సంస్థకు ఈ సందర్భంగా అభినందించారు. ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రజల ఆరోగ్యం పట్ల దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బీపీ ,షుగర్, థైరాయిడ్, మోకాలు నొప్పులు ఈసీజీ ఇతరత్రా ఆరోగ్య సమస్యలను వైద్య నిపుణులు పరీక్షించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మెడి కవర్ వైద్య నిపుణులు,మాజీ ఎంపీటీసీ అబ్దుల్ నయీమ్, తదితరులు హాజరయ్యారు.

## శ్రీ భాషిత పాఠశాలలో రోడ్డు భద్రత మహోత్సవం

**అక్షిత ప్రతినిధి ఆర్మూర్ :**

ఆర్మూర్,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రవాణాశాఖ అధికారి ఉమామహేశ్వరరావు, ఆర్మూర్ఎం వి ఐ వివేకానంద రెడ్డి,లు, రోహిత్ రెడ్డి,తదితరులు హాజరయ్యారు.ఎం వి ఐ వివేకానంద రెడ్డి,మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసినందుకు మొదటగా భాషిత పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.రేపటి భావితరానికి మార్గదర్శకులు విద్యార్థులు కాబట్టి రోడ్డు భద్రత గురించి తెలుసుకోవలసిన అవసరం ఉంది అని అన్నారు. అంతేకాకుండారోడ్డు నిబంధనలపై జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, ప్రమాదం నుండి రక్షణ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్, డ్రైవింగ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి అయిన జిల్లా రవాణాశాఖ అధికారి ఉమామహేశ్వరరావు, మాట్లాడుతూ రోడ్డు భద్రత గురించి వివరణతో పాటు రోడ్డు ప్రమాదాల నివారించడానికి సరైన నియమాలు ఎలా పాటించాలో విద్యార్థులకు వివరించారు.రోడ్డు భద్రత విషయం పైన విద్యార్థులకు ప్రశ్నలు అడిగి సమాధానం చెప్పిన వాళ్ళకి ప్రోత్సాహక బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్,మాట్లాడుతూవిద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారిలో అవగాహనను పెంచడంతోపాటు సమాజాన్ని సురక్షితంగా తయారు చేయడంలో మా వంతు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు రోడ్డు భద్రత గురించి అవగాహనను కల్పించినందుకు పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ గారు రవాణాశాఖ అధికారులందరికీ అభినందనలు తెలియజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మద్యం తాగి వాహనం నడిపితే ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో స్కిట్ ద్వారా వివరించడం జరిగింది. అంతేకాకుండా విద్యార్థులు మోటార్ వాహనాల పైన వెళ్తున్న వారికి హెల్మెట్ ధరించాలని వేగంగా వెళ్లొద్దు, ప్రాణం ముద్దు అనే నినాదాలతో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్ పర్సన్ షాబాజ్ ఉద్దీన్ , ప్రిన్సిపల్ ఉపాధ్యాయుని, సహప్రదనోపాధ్యాయురాల, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## పార్టీ పటిష్టతకోసం, రాబోయే బల్దియా ఎన్నికల్లో విజయం కోసం అవిశ్రాంతంగా కృషి చేయాలి..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని వివిధ డివిజన్ లలో నూతనంగా ఎన్నుకోబడిన డివిజన్ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్



ని కలిసి డివిజన్ అధ్యక్షులుగా నియమించినందుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.డివిజన్ అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న మీరంతా పార్టీ పటిష్టత,డివిజన్ సమస్యలపై దృష్టి సాధించి గ్రూప్ రాజకీయాలు లేకుండా మంచి పేరు తేవాలని సూచించారు. భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం, రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో గెలుపే ప్రధాన లక్ష్యంగా, సంస్థాగతంగా పార్టీ తీసుకున్న నిర్ణయాలలో భాగంగా నియోజకవర్గంలో డివిజన్ల వారిగా కొత్తవారికి అధ్యక్ష బాధ్యతలు అప్పగించి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ పాటిష్టత దృష్టిలో పెట్టుకొని పార్టీ కొత్త వారిని అధ్యక్షులుగా నియమించింది.ఈరోజు శేర్లింగంపల్లి నియోజకవర్గంలో ఆల్విన్ కాలనీ,పాపిరెడ్డి నగర్,మియాపూర్, లింగంపల్లి, గచ్చిబౌలి,వివేకానంద నగర్,హఫీజ్పేట్ ,చందానగర్ డివిజన్లకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, పార్టీ సీనియర్ నాయకుల సహకారంతో కొత్తవారిని డివిజన్ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి పార్టీకి విధేయుడుగా ఉంటూ డివిజన్ సమస్యలపై దృష్టి సాధించి పేద ప్రజలకు సేవ చేయిస్తూ సంస్థాగతంగా పార్టీని కూడా ముందుకు తీసుకెళ్లాలని రవి కుమార్ యాదవ్ సూచిస్తూ గ్రూపు రాజకీయాలకు లేకుండా అందరితో కలగొలుపుగా ఉంటూ ముందుకు సాగాలని ఆలయాపన చేస్తూ పార్టీకి చెడు పేరు తీసుకొచ్చేవారు ముందుకు రావద్దని సూచించారు. .కొత్తగా నియమింపబడ్డ డివిజన్ అధ్యక్షులుమియాపూర్ డివిజన్ - ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ,హఫీజ్పేట్ జితేందర్- ఆల్విన్ కాలనీ- ఎత్తరి రమేష్-వివేకానంద నగర్ డివిజన్- డాక్టర్ వంశీ రెడ్డి- పాపి రెడ్డి నగర్- బాలు యాదవ్- లింగంపల్లి- కిషోర్ ముదిరాజ్- గచ్చిబౌలి- శివ సింగ్- చందానగర్ -శ్రీనివాస్ రెడ్డి లు నియమింపబడ్డారు.

## బీజేపీ పార్టీ మియాపూర్ డివిజన్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఆకుల లక్ష్మణ్....

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి... బి జె పి పార్టీ మియాపూర్ డివిజన్ (108 ) నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆకుల లక్ష్మణ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వారికీ మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు, మరియు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగేశ్వర్ గౌడ్, మాజీ అధ్యక్షులు మాణిక్ రావ్,మరియు సీనియర్ నాయకులు విజేందేర్ సింగ్, ప్రసాద్, బీజేవైఎం నాయకులు సిద్ధూ, బాలుయాదవ్,వెంకట్, మహేష్ యాదవ్, కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

### -పోలీస్ కమిషనర్ సునీల్ దత్

### -సంక్రాంతి పండుగ నేపథ్యంలో పోలీస్ పహారా మరింత పెంచుతున్నాం

### -దొంగతనాలు నియంత్రణకు పటిష్టమైన రక్షణ చర్యలు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో పోలీస్ పహారా మరింత పెంచుతున్నామని ఆయన తెలిపారు. దీనికి అనుగుణంగా ప్రజలు సైతం తమకు సహకరించాలని కోరారు. ఊరికి వెళ్లే ప్రజలు ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు విలువైన వస్తువులను తమ వెంట తీసుకుని వెళ్లాలని లేదా బ్యాంకు లాకర్ లో అయినా దాచి పెట్టుకోవాలని సూచించారు.దొంగతనాల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని రాత్రి వేళల్లో వీధుల్లో పెట్రోలింగ్ బీట్ గస్తీ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట కాలనీలతో పాటు కమిషనరేట్ పరిధిలోనిబస్టాండ్ ఆటో అడ్డా రైల్వే స్టేషన్లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించామని తెలిపారు.

### పోలీసుల సూచనలు..

ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా పరదా కప్పి ఉంచాలి. మెయిన్ డోర్ లోపల నుంచి లాక్ చేసి పక్క డోర్లకు తాళం వేయడం మంచిది. ఊరు వెళ్లేముందు ఇంట్లో బంగారు, వెండి డబ్బు వంటి విలువైన వస్తువులను బీరువాలో పెట్టకూడదు. బ్యాక్ లాకర్లలో దాచుకోవడం మంచిది.విలువైన వస్తువులు వ్యక్తిగత ఆర్థిక విషయాల సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దు.బీరువా తాళాలు ఇంట్లో కప్ బోర్డులు లేదా ఇతర ప్రదేశాలలో ఉంచకూడదు.ఊరు వెళితే ఇంటి పక్కనవారికి సంబంధిత పోలీసులకు సమాచారం అందించడం ద్వారా రాత్రి సమయాల్లో గస్తీ తిరగడానికి వచ్చినప్పుడు ఇంటి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. రాత్రి సమయంలో ఏదైనా ఒక రూమ్ లో లైట్ వెలుగుతూనే ఉండేలా ఆన్ చేసి ఉంచాలి. అనుమానిత లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరగడం కనిపిస్తే వెంటనే 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి. మీ మొబైల్ కి నోటిఫికేషన్ వచ్చేలా ఇంటికి సీసీ కెమెరా అమర్చుకోవాలి. ఇంటి బయట నాలుగు దిక్కులు కవర్ అయ్యేలా కెమెరాలు పెట్టాలి. స్థానిక పోలీస్ స్టేషన్ నంబర్‌ను తమ ఫోన్లలో ఉంచుకోవడం మంచిదిచుట్టుప్రక్కల వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి.ఇంట్లో ఎవరైనా మహిళలు వృద్ధులు వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని చెప్పాలి. ప్రతి ఒక్కరు ఈ సూచనలను పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుల సమిష్టి కృషితో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ అభినందనీయం

### విద్యాధికారి ఎండి సలీం షరీఫ్

**కోదాడ అక్షిత ప్రతినిధి**

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల సమిష్టి కృషితో నూతన సంవత్సర క్యాలెండర్ఆవిష్కరణ చేయడం జరిగింది. కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ. అర్హత అంకితభావంతో బోధన చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల కృషితో నూతన సంవత్సరం క్యాలెండర్ రూపొందించి ఆవిష్కరణ చేయడం హర్షనియమని అభినందించినారు. ప్రభుత్వ బడిలోనే విద్యార్థుల సంపూర్ణ వికాసం జరుగుతుందని తెలిపారు.ఇదే స్పూర్తితో విద్యాబోధన చేసి విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం క్రమశిక్షణ నేర్పాలని కోరారు. క్యాలెండర్లో ప్రభుత్వ బడుల సెలవులు, ఆప్షన్ హాలిడేస్, ప్రభుత్వ బడిలో ఉన్నటువంటి సౌకర్యాలు, ప్రత్యేకతలను తెలియజేస్తూ క్యాలెండర్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైనదని అని తెలిపారు. ఉపాధ్యాయులతో పాటు ప్రతి ఒక్క విద్యార్థికి క్యాలెండర్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# సంక్రాంతి ముంగిట్లో సినీ, రాజకీయ పందేలు

**సమాజంలో చిరకాలంగా సినిమాలకు రాజకీయాలకూ వాటి వాటి స్థానాలున్నాయి. తమిళనాడులో అన్నాదురైతో మొదలుపెట్టి కరుణానిధి, ఎంజిఆర్‌ల ద్వారా సినిమా రంగ ప్రముఖులు రాజకీయాలలో చక్రం తిప్పడం కూడా ఒక ప్రాతిపదికపైనే జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ అగ్ర కథా నాయకుడైనప్పటికీ నాటి కాంగ్రెస్‌పై ప్రజల అసంతృప్తికి ప్రతిరూపంగానే అధికారంలోకి వచ్చారు. తర్వాత కూడా ఆయన రెంటినీ కలగాపులగం చేసింది తక్కువేనని చెప్పాలి. కానీ గత కొన్నేళ్లలో ఈ పరిస్థితి క్రమేణా మారిపోతున్న తీరు ఆశ్చర్యం కలిగిస్తుంది. దేశంలోనే వసూళ్లలో రెండవ స్థానంలోకి వచ్చిన 'పుష్ప2' త్వరలో రాబోతున్న 'గేమ్ చేంజర్' మధ్య కాలంలో ఘటనలు దానికి పరాకాష్ట. ఏది సినిమానో ఏది రాజకీయమో ప్రజలకు ఏ ప్రయోజనమో తెలియని గందరగోళం నెలకొంది. 'పుష్ప2' విడుదల సందర్భంలో జరిగిన దురదృష్టకర సంఘటనలపై ఎడతెగని చర్చ వాతావరణాన్ని అత్యంత వివాదాస్పదం చేసింది.**




ఈలోగా రాజమండ్రి దగ్గర జరిగిన 'గేమ్ చేంజర్' ఈవెంట్‌కు హాజరైన ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించిన ఘటనతో ఈ సినీ రాజకీయ చర్చ ఎ.పి కి మారింది. తమ తమ అవసరాల కొద్దీ, అక్కసుల కొద్దీ మాట్లాడటం తప్ప ఒక సామాజిక కోణంలో ఎలా స్పందించాలనే దానికి అవసరమైన సంయమనం గానీ సమతుల్యత గానీ బొత్తిగా లోపించాయి. పాలక పార్టీలు, కొన్ని సినిమా వర్గాలు స్వప్రయోజనం నెరవేర్చుకోవడానికి పడే తంటాలు హాస్యాస్పదంగా మారుతున్నాయి. కొంతమంది దీన్ని మరీ ముందుకు తీసుకుపోయి రెండు తెలుగు రాష్ట్రాల మధ్య, కొన్ని కులాల మధ్య లేదంటే కుటుంబాల మధ్య సమస్యలాగా చేసి చూపడం మరీ దారుణంగా తయారైంది.

### మసాలాలు దట్టి లాభాల పోటీ

'బాహుబలి'తో మొదలుపెట్టి పాన్ ఇండియా, పాన్ వరల్డ్ పాట హిందీలోనూ తెలుగు, తమిళ సినిమాలలోనూ బాగా వినిపిస్తున్నది. చిన్న పరిశ్రమ అయిన కన్నడ కూడా కెజిఎఫ్ తర్వాత ఈ హడావుడిలో భాగస్వామి అయింది. ఈ క్రమంలో ఖర్చులు విపరీతంగా పెంచి అవసరం లేని హంగులతో అతి భారీగా తీస్తేగానీ నడవబోవనే భావం బలపడింది. భారీగా పెట్టుబడులు కుమ్మరించగలిగిన లేదా భారాలు భరించగలిగిన కొన్ని కుటుంబాలు సంస్థలే చక్రం తిప్పుతున్నాయనే భావం బలపడింది. చిన్న చిత్రాలు, భిన్న చిత్రాలు కొన్ని విజయం సాధించినా ఆ ప్రయత్నాలకు పెద్దగా ప్రోత్సాహం లేదు. ప్రభుత్వాలు కూడా స్థిరమైన విధానాలతో ముందుకు రావడం లేదు. తారల తళుకులు, పైపై మెరుగులకు వచ్చిన ప్రాధాన్యత ప్రతిభకు, కొత్త గొంతులకు దక్కడం లేదు. రెండు వందల సినిమాలు వస్తుంటే పది కూడా విజయం సాధించడం లేదనే మాట అందరూ అంటున్నారు గాని అందుకు కారణాలు అన్వేషించడం లేదు. మొత్తం చర్చలో సాంకేతిక నిపుణులు అంతకు మించి పని చేసే సినీ కార్మికుల గురించి అసలు చర్చ జరగడం లేదు.అంతకంతకూ ఖర్చులు పెంచుకుంటూ, అందులో పారితోషికాలకే అత్యధికంగా వెచ్చిస్తూ పరిశ్రమ ఏం చేసినా తమ హీరోల చిత్రాలకు కేరింతలు కొడుతూవున్న, సొమ్ములు వెచ్చించే అభిమానులనే వారే పునాది. ఒకప్పటి అభిమాన సంఘాల పరిస్థితి మారి సోషల్ మీడియా, మీడియాల ద్వారా వీరిని మరింత గట్టిగా ఉపయోగించుకోవడం ఒక వ్యూహంగా మారింది. పదేపదే ఈవెంట్‌లు, జాతరలు, ప్రీరిలీజ్, సాంగ్ రిలీజ్%ా%ఇలా తొక్కిసలాటతో ఒకటి రెండు వేడుకలను రద్దు చేసుకోవలసిన పరిస్థితులు. వేలాది థియేటర్లలో ఒకేసారి విడుదల చేసి, ఎక్కువ షోలు వేసి తాజా సరుకులా అమ్మేసి సొమ్ములు చుట్టేసుకోకపోతే చల్లబడిపోతుంది. అందుకోసం మల్టీ స్క్రీన్‌ప్లెక్స్‌లు, వీటిపైనా కొద్ది మంది పట్టు. గతంలో లేని విధంగా విడుదల తేదీలు సీజన్లు కూడా కలసి నిర్ణయించుకోవడం నెలల తరబడి వాయిదాలు వేసుకోవడం అంతా మార్కెట్ వ్యూహం. ఆ మార్కెట్ కూడా తెలుగు రాష్ట్రాలను దాటి హిందీ ప్రేక్షకులకూ విదేశాల్లోని వారికి నచ్చేలా రూపొందించడం ఒక వలయంగా మారింది.

### 'పుష్ప' వివాదం

'పుష్ప2' విడుదల సందర్భంగా తొక్కిసలాట ఎవరూ కోరుకున్నది కాదుగానీ ఊహించలేనిది కూడా కాదు. పోలీసులు ఆ అంచనాతోనే హీరోను రావద్దని చెప్పామంటున్నారు. వచ్చిన తర్వాతనైనా జాగ్రత్తలు తీసుకున్నట్టు కనిపించదు. ఇందుకు బాధ్యత గురించి పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నా ఆకర్షణ వున్న హీరో పరివారం జాగ్రత్త తీసుకోవడం అన్నిటికన్నా ముఖ్యం. రేవతి అనే మహిళ మృతి చెందడం నిజంగా విషాదకరం. ఆమె కుమారుడు శ్రీతేజ్ విషమంగా గాయపడి ప్రాణాలతో బయటపడటం ఊరట కలిగించినా అతను ఆరోగ్యపరంగా అనేక సవాళ్లను ఎదుర్కోవలసి వుంటుంది. ఈ మరణం ఆలస్యంగా స్పందించిన చిత్ర బృందం అందిస్తామన్న సాయం అందడానికి కూడా అనేక దశలు, విమర్శలు కావలసి వచ్చింది. ఈ ఘటనలను బట్టి పరిశ్రమనే పంపించేయాలన్నట్టు మాట్లాడిన వారిది కూడా తప్పే. అందులో ఆంధ్ర, తెలంగాణ తేడాలు తీసుకొచ్చిన వారిది మరింత పొరబాటు. కావాలని చేయలేదనేది ఒకటైతే కావలసిన భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం తప్పక దిద్దుకోవలిసిన విషయం.

### ప్రచార జాతరలు, ప్రమాదాలు

హీరో ఫంక్షన్‌లో తన పేరు మర్చిపోయారు గనక అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ కక్ష సాధింపుగా కొన్ని పార్టీలు తీవ్రారోపణలు చేశాయి. బిఆర్ఎస్, బిజెపిలు ఈ విషయంలో ముందున్నాయి. కాంగ్రెస్‌తో తమ రాజకీయ వైరాన్ని తీర్చుకోవడానికి, సినిమా పరిశ్రమకూ హీరో అభిమానులకు దగ్గర కావడానికి అవి ఈ మార్గాన్ని ఎంచుకున్నాయా? ఎ.పి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా అల్లు అర్జున్ బయటికి రాగానే ఫోన్ చేసి సంఘీభావం ప్రకటించారు. ప్రస్తుతం ఆయన ఎన్‌డిఎ భాగస్వామి కూడా. ఎపి మాజీ ముఖ్యమంత్రి జగన్ కూడా అరెస్టును ఖండించడం చూస్తే బిజెపి ప్రత్యక్ష, పరోక్ష మిత్రులు ఒక విధానం తీసుకున్నట్టు స్పష్టమవుతుంది. అల్లు అర్జున్ అరెస్టు అవకాశంగా తనపై రాజకీయ దాడికి పాల్పడుతుంటే పరిశ్రమ విడగొట్టుకోకపోవడం, హీరోకు తప్ప బాధిత కుటుంబాన్ని పట్టించుకోకపోవడం సరికాదని రేవంత్ చెప్పడంలో తప్పేమీ కనిపించదు. అసలు ఆ సమావేశానికి వెళ్లడమే తప్పని ఒక వర్గం వాదన. 'పుష్ప2' రేట్లు, షోలు విపరీతంగా పెంచుకోవడానికి అనుమతినిచ్చిన రేవంత్ రెడ్డి ఇకపై ఆ అవకాశం వుండదని ప్రకటించారు.

## రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో

చేర్యాల(మద్దూరు) జనవరి 9
అక్షిత ప్రతినిధి:



మద్దూరు మండలంలో ప్రాథమిక సహకార సంఘం, మద్దూరు సొసైటీ లను అధికారులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి బి. రామకృష్ణ మాట్లాడుతూ ఈ యాసంగిలో 8530 ఎకరాల్లో వరి సాగు అంచనా వేయడం జరిగిందని, ప్రస్తుతం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఏ సిఎస్ మద్దూరు మరియు ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ఏఆర్ఎస్ కె మరుమాముల రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచడం జరిగిందని, అలాగే రాబోయే ఫిబ్రవరి మాసం కూడా అదనంగా100 ఎంటిఎస్ యూరియా కోసం ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని రైతులకు మండల ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏ సిఎస్ అధికారులు ఉపేందర్ , విజయ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ .

సూర్యాపేట అక్షిత బ్యూరో
ఆసుపత్రి లోని అత్యవసర వైద్య విభాగాన్ని ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ ఉన్న రోగులను అందుతున్న సిబ్బంది సేవలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా మునగాల గ్రామం నుండి వచ్చిన ఆసిఫ్ ను డాక్టర్లు పరిశీలించిరా, టెస్టులు చేశారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. కిడ్నీ వద్ద నొప్పిగా ఉండటం వల్ల మునగాల నుండి వచ్చినట్లు ఆసిఫ్ తెలిపారు. అని బాగా చూశారని ఆసిఫ్ కలెక్టర్ కు తెలిపారు. నల్గొండ నుండి పనిమీద సూర్యాపేటకు వచ్చిన ఉదయ్ కుమార్ మేటర్ సైకిల్ పడిపోవటం వల్ల గాయాలతో వచ్చిన ప్రజలను కలెక్టర్ వైద్యం అందిన తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే శాలిగౌరారం మండలం, కేతులూరు గ్రా? నుండి వచ్చిన సోమయ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది మంచిగా చూస్తున్నారా లేదా అడిగారు, శ్వాస సరిగా అందడం లేగడం లేకపోవడం వల్ల మూడు రోజుల క్రితం హాస్పిటల్ కి రావడం జరిగిందని డాక్టర్లు పరిశీలించిన తర్వాత ఇప్పుడు బాగానే ఉందని కలెక్టర్కు సోమయ్య వివరించారు.



సూర్యాపేట పట్టణంలోని చర్చి కాంపౌండ్ నుంచి వచ్చిన టి. సిరి ఇంటర్ సెకండియర్, చదువుతున్న పాప తనకి సడన్గా ఫిట్స్ రావడం వల్ల హాస్పిటల్కు తీసుకొని రావడం జరిగిందని తన తల్లి కలెక్టర్ కు వివరించారు. హుజూర్నగర్ నుండి వచ్చిన మహిళ తన కూతురు డెలివరీ కాగా హాస్పిటల్ కి వచ్చినట్టు తెలిపింది అలాగే డాక్టర్లు సాధారణ కాన్పు ద్వారా డెలివరీ చేశారని మనవడు పుట్టాడని కలెక్టర్కు సంతోషంగా తెలిపింది. అన్ని విభాగాలను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్లకు సూపరింటెంట్ సత్యనారాయణ పలు సూచనలు, సలహాలు చేశారు. హాస్పిటల్ ఎప్పుడు పరిశుభ్రంగా ఉండాలని, అత్యవసర విభాగంలో రోగుల వద్ద అసిస్టెంట్లు పేషెంట్లకు తమ సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డీఎం హెచ్ ఓ కోటాచలం ,జిజిహెచ్ సూపర్డెంట్ సత్యనారాయణ డాక్టర్లు పాల్గొన్నారు.

# ప్రతి మండల కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లను ఏర్పాటు చేయాలి...!

### అమ్మ ఆదర్శ పాఠశాలల పెండింగ్ పనులను సత్వరమే పూర్తిచేయాలి...!!

### వసతి గృహాల్లో వ్యర్థాల నిర్వహణ సరైన విధంగా చేయాలి...!!!

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!

జనగామ, అక్షిత ప్రతినిధి:







గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఇందిరా మహిళా శక్తి, స్వచ్ఛ భారత్ మిషన్, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, వసతి గృహాలు, వరదలకు కొట్టుకుపోయిన పెండింగ్ పనులు, తదితర అంశాలపై అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంఈఓలు, ఎంపీఓలు, ఈఈలు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల కింద 309 పాఠశాలలను గుర్తించగా, వాటిలో 220 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయని, మిగిలిన పాఠశాలల్లో గల పెండింగ్ పనులను వేగవంతం చేసి, సత్వరమే పూర్తిచేసి, పనుల్లో పురోగతి సాధించాలని ఆదేశించారు. అలాగే పనులకు సంబంధించిన యుటిలైజేషన్ సర్టిఫికేట్ పొందాలని, బిల్లుల చెల్లింపు నివేదికను సమర్పించాలని స్పష్టం చేశారు.

### వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేయాలి

వసతి గృహాలు, అంగన్వాడీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గల మౌలిక సదుపాయాల కల్పనకు, పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, చెత్తచెదారాన్ని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి, నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, దోమల బెడద లేకుండా విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతిరోజూ ఫాగింగ్ చేయాలని, పంచాయతీ కార్యదర్శులతో ఎంఈఓలు సమావేశాలు నిర్వహించి, సమీక్షించి, దిశానిర్దేశం చేయాలని సూచించారు.

వరదల పెండింగ్ పనులను వేగవంతం చేయాలి

వరదల కారణంగా కొట్టుకుపోయిన సీసీ రోడ్లు, లైటింగ్ పెండింగ్ పనులను వేగవంతం చేసి, వెంటనే పూర్తిచేయాలని, అందుకు సంబంధించిన బిల్లుల రికార్డులను అందించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.స్వచ్ఛ భారత్ మిషన్ పెండింగ్ పనులను సత్వరమే పూర్తిచేయాలి స్వచ్ఛ భారత్ మిషన్ కింద టాయిలెట్ ల నిర్మాణానికి యాప్ లో పూర్తి వివరాలతో చిత్రాలను నమోదు చేయాలని, పెండింగ్ టాయిలెట్ ల నిర్మాణాల ప్రతిపాదనలు పంపించాలని, స్వచ్ఛ భారత్ మిషన్ పెండింగ్ పనులను సత్వరమే పూర్తిచేయాలని ఎంపిడిఓలను ఆదేశించారు.ఇంటి, నల్లా, వాణిజ్య పన్నులను వంద శాతం సేకరించాలి

ఇంటి, నల్లా, వాణిజ్య పన్నులను సమయానుగుణంగా వంద శాతం సేకరించాలని, పన్నుల సేకరణలో వేగం పెంచాలని, అలాగే వాణిజ్య, వాణిజ్యేతరల వారీగా ట్రాకింగ్ షీట్ సరైన విధంగా నిర్వహించాలని, పంచాయతీ కార్యదర్శుల అటెండెన్స్ ను పర్యవేక్షిస్తూ, నివేదికను తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు.

### ప్రతి మండల కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఏర్పాటు చేయాలి

ఇందిరా మహిళా శక్తి పథకం కింద బ్యాంక్ లింకేజ్ 81 శాతంగా ఉందని, రాష్ట్రంలో 5వ స్థానంలో ఉందని, అలాగే స్త్రీ నిధి కింద రికవరీలో 67 శాతంగా ఉందని, రాష్ట్రంలో 17వ స్థానంలో ఉందన్నారు. రికవరీలో 120 శాతం కంటే ఎక్కువగా నిర్దేశిత లక్ష్యాల వారీగా ప్రగతి సాధించాలని ఏపీఎంలను ఆదేశించారు. ఈ పథకం అమలును మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలని, అందుకు తగ్గట్లుగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, జనవరి 26లోపు ప్రతి మండలంలోని అన్ని ఎంపిడిఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో పాడి, పశు, కోళ్ల పెంపకం వంటి గ్రౌండింగ్ ను వంద శాతం పూర్తిచేయాలని సూచించారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రతి మండలంలో బ్రిక్ తయారీ యూనిట్ ల ఏర్పాటుకు సంబంధిత అధికారుల శిక్షణకు పంపించాలని, నీటి సంరక్షణలో భాగంగా జాతీయ నీటి పురస్కారాల నామినేషన్ లకు ఉత్తమ గ్రామ పంచాయతీల వారీగా స్పష్టమైన, మంచి చిత్రాలను పంపించాలని తెలిపారు. అంతకుముందు ఈ అంశాలపై సంబంధిత అధికారులతో క్షుణ్ణంగా సమీక్షించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సమీక్ష సమావేశంలో జెడ్పీ సీఈవో మాధురీ షా, డీఆర్డీఏ వసంత, డీఈఓ రమేష్, డీపీఓ స్వరూప, సీపీఓ పాపయ్య, ఎస్బీఎం కో-ఆర్డినేటర్ కరుణాకర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, డీఈఈలు, ఏఈఈలు, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



# మీడియాలో వస్తోన్న వార్తలతో మానసిక వేదనకు గురౌతున్నా

## సోషల్ మీడియాలో పోస్టులపై చాహల్ భార్య ధనశ్రీ



**అక్షిత ప్రతినిధి :**

టీమిండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ ధనశ్రీ వర్మ విడాకులు తీసుకోబోతున్నారంటూ గత కొంత కాలంగా ప్రచారం సాగుతోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా ధనశ్రీ పెట్టిన ఓ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇంతకీ ఆమె ఏం చెప్పిందంటే చాహల్ – ధనశ్రీవర్మ 2020లో వివాహబంధంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. అయితే గత కొన్ని రోజులుగా చాహల్, ధనశ్రీ దంపతులు విడిపోతున్నారంటూ మీడియాలో వార్తలు జోరుగా ప్రచారం అవుతున్నాయి. ఎందుకంటే వీరిద్దరూ ఒకరి నొకరు ఇన్‌స్టాగ్రామ్‌లో అన్ ఫాలో చేసుకోవడంతో పాటు చాహల్ తన ఖాతా నుంచి భార్య ఫొటోలను తొలగించడంతో ఈ ఊహగానాలు మరింత ఎక్కువయ్యాయి. వాస్తవానికి చాహల్ జంట సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. కానీ ఆ తర్వాత ఈ జంట పెట్టిన పోస్టులు అభిమానులను గందర గోళానికి గురి చేశాయి. దీంతో వీరిద్దరు విడాకులు తీసుకోబోతున్నారంటూ వార్తలు గట్టిగా వచ్చాయి. ఈ క్రమంలోనే దీనిపై స్పందించిన చాహల్, తాము విడిపోవడం లేదని స్పష్టత ఇచ్చాడు. కానీ మళ్లీ వీరిద్దరి మధ్య ఏమైందో స్పష్టంగా తెలీదు కానీ, ఈ జంట చేసిన కొన్ని చర్యల వల్ల వీరి విడుపోతున్నారనే ప్రచారం మరోసారి మొదలైంది. ఈ క్రమంలోనే తాజాగా ధనశ్రీ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. కొన్ని రోజులుగా మీడియాలో వస్తోన్న వార్తల వల్ల తాను మానసిక వేదనకు గురౌతున్నట్లు ఆవేదన వ్యక్తం చేసింది. "గత కొద్ది రోజులుగా నేను, నా ఫ్యామిలీ కఠినమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. నిజా నిజాలు తెలుసుకోకుండానే అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. నాపై ద్వేషం కలిగేలా సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తున్నారు. నిజంగా ఈ విషయం నన్ చాలా బాధిస్తోంది. ఈ స్థాయికి రావడానికి నేను ఎన్నో ఏళ్లుగా శ్రమిస్తున్నాను. నేను మౌనంగా ఉన్నానంటే దానర్థం బలహీనంగా ఉన్నట్లు కాదు. సోషల్ మీడియాలో నెగటివిటీ ఉన్నప్పటికీ ఇతరులపై కరుణ చూపాలంటే ధైర్యం ఎంతో అవసరం. నేను వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని విలువలతో ముందుకు సాగుతున్నాను. ఎప్పటికైనా నిజమే విజయం సాధిస్తుంది. దాన్ని సమర్థించుకోవాల్సిన అవసరం లేదు" అని ధనశ్రీ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టింది.

# ఛాంపియన్స్ ట్రోఫీకి దూరం కానున్న ఆసీస్ కీలక ప్లేయర్

**అక్షిత ప్రతినిధి :**

టీమిండియాపై బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో విజయం సాధించిన ఆస్ట్రేలియా జట్టుకు బ్యాడ్ న్యూస్ అందింది. జట్టులోని కీలక ప్లేయర్.. త్వరలోనే ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీకి దూరం కానున్నట్లు తెలిసింది. అతడెవరంటే? ఇటీవలే ముగిసిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో విజయం సాధించి ప్రస్తుతం ఫుల్ జోష్ మీదుంది ఆస్ట్రేలియా జట్టు. అయితే ఇప్పుడా జట్టుకు ఓ షాక్ తగిలింది! ఆ జట్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉంటాడా లేదా అనేది అనుమానంగా మారింది. తాజాగా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డ్.. లంకతో జరగబోయే రెండు టెస్ట్ మ్యాచుల సిరీస్ కోసం జట్టును ప్రకటించింది. ఇందులో కమిన్స్ పేరు లేదు. వ్యక్తిగత కారణాలతో అతడు అందుబాటులో ఉండట్లేదని తెలిపింది. ఎందుకంటే లంకతో సిరీస్ జరిగే సమయానికి కమ్మిన్స్ భార్యకు రెండో డెలివరీ అయ్యే అవకాశం ఉంది. దీంతో పాటే కమ్మిన్స్ కు ప్రస్తుతం చీలిమండ గాయమైంది. ఈ విషయాన్ని ఆస్ట్రేలియా చీఫ్ సెలక్టర్ జార్జ్ బెలీ చెప్పాడు. కమిన్స్ కు త్వరలోనే గాయం తీవ్రత తెలుసుకోవడానికి స్కానింగ్ చేస్తారని చెప్పుకొచ్చాడు. దీంతో, ప్యాట్ కమిన్స్ ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉంటాడా లేదా అనేది ప్రస్తుతం అనుమానంగా మారింది. ఎందుకంటే గాయం తీవ్రత ఎక్కువ ఉంటే అతడు ఈ మెగా టోర్నీకి దూరమయ్యే అవకాశం ఉందని ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. "కమిన్స్ కు స్వల్ప స్థాయిలో చీలమండ గాయమైంది. నాకు తెలిసి వచ్చే వారం అతడు స్కానింగ్ కు వెళ్తాడు. రిపోర్ట్ లో అతడి గాయం తీవ్రతపై ఓ స్పష్టత వస్తుంది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీలో అతడు పాల్గొంటాడా లేదా అనేది ప్రస్తుతం కచ్చితంగా చెప్పలేం. స్కానింగ్ రిపోర్ట్ వచ్చే వరకు ఎదురు చూడాల్సిందే." అని అన్నాడు. కాగా, ఆస్ట్రేలియా జట్టు ఛాంపియన్స్ ట్రోఫీలో గ్రూప్ బీలో ఉంది. ఈ కేటగిరీలో అఫ్గానిస్థాన్, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా జట్లు ఉన్నాయి. ఈ మెగా టోర్నీలో ఆస్ట్రేలియా తన తొలి మ్యాచ్ ను ఫిబ్రవరి 22న లాహోర్ లోని గడాఫీ స్టేడియంలో ఇంగ్లాండ్ తో తలపడనుంది.

# అన్ని ఫార్మాట్లలో బుమ్రానే బెస్ట్

## ఆసీస్ మాజీ కెప్టెన్ క్లార్క్ ప్రశంసలు

**అక్షిత ప్రతినిధి :**

బోర్డర్– గావస్కర్ ట్రోఫీని భారత్ చేజార్చుకున్నప్పటికీ, టీమ్?ఇండియా పేసర్ జస్ప్రీత్? బుమ్రా అద్భుత సూపర్ పెర్ఫామెన్స్?తో ఆకట్టుకున్నాడు. ఈ సిరీస్?లో మొత్తం 32 వికెట్లు తీసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచిన అతడిపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో ఆసీస్ మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ కూడా బుమ్రాపై ప్రశంసలు కురిపించాడు. అన్ని ఫార్మాట్లలో అత్యుత్తమ బౌలర్ బుమ్రా అని కొనియాడాడు. బోర్డర్– గావస్కర్ ట్రోఫీ ముగిసిన తర్వాత బుమ్రా పెర్ఫామెన్స్ గురించి తాను ఆలోచించానని క్లార్క్ తెలిపాడు. అన్ని ఫార్మాట్లలో బుమ్రానే అత్యుత్తమ బౌలర్ అని అభిప్రాయపడ్డాడు. "చాలా మంది గొప్ప ఫాస్ట్ బౌలర్లు నాకు తెలుసు. గ్లెన్ మెక్‌గ్రాత్, ఆంబ్రోస్ లాంటి వారు ఉన్నా, వారు టీ20 ఫార్మాట్లో ఆడలేదు. అందుకే నేను బుమ్రా పేరు చెబుతున్నాను. ఎలాంటి పరిస్థితుల్లోనైనా, ఎలాంటి ఫార్మాటైనా బుమ్రా అదరగొడతాడు. అదే అతడిని గొప్ప బౌలర్‌గా మార్చింది. బుమ్రా జట్టులో ఉంటే సిడ్నీ టెస్టు భారత్ గెలుస్తుందని నేను అనుకున్నాను. టీమ్‌ఇండియాలోని ఇతర బౌలర్ల కంటే బుమ్రా చాలా మెరుగ్గా ఉన్నాడు." అని క్లార్క్ బుమ్రా ప్రశంసలతో ముంచెత్తాడు. బుమ్రాపై ఆసీస్ మాజీ కెప్టెన్ ఆరోన్ ఫించ్ సైతం ప్రశంసలు కురిపించాడు. బోర్డర్–గావస్కర్ ట్రోఫీలో భాగంగా జరిగిన సిడ్నీ టెస్టులో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ లో గాయం కారణంగా బుమ్రా మైదానంలోకి దిగలేదు. ఒకవేళ అతడు బౌలింగ్ చేసి ఉంటే పరిస్థితి ఇంకోలా ఉండేదని ఫించ్ అభిప్రాయపడ్డాడు. 'సిడ్నీ టెస్టు చివరి ఇన్నింగ్స్ లో బుమ్రా బౌలింగ్ చేసి ఉంటే ఆస్ట్రేలియా పరిస్థితి ఎలా ఉండేది? ఆసీస్ గెలిచింది కానీ, పరిస్థితి అనుకున్నదానికంటే క్లిష్టంగా మారేది" అని ఫించ్ పేర్కొన్నాడు.బోర్డర్–గావస్కర్ ట్రోఫీలో భారత పేసర్ 5 టెస్టుల్లో 32 వికెట్లు తీశాడు. దీంతో అతడిని 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది. అలాగే రెండు టెస్టులకు టీమ్?కు సారథ్యం వహించిన బుమ్రా ఒక గెలుపును జట్టుకు అందించాడు. ఈ క్రమంలో బుమ్రా బౌలింగ్?తో పాటు కెప్టెన్సీపై కూడా పలువురు ప్రశంసలు కురిపించారు. కాగా, బోర్డర్– గావస్కర్ ట్రోఫీని 1–3 తేడాతో భారత్ చేజార్చుకుంది.



# జీడీపీ 6.4 శాతమే!

## 2024–25లో అంచనాలను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం గత నాలుగేండ్లలో ఇదే కనిష్ఠ స్థాయి..

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

: దేశ ఆర్థిక రంగానికి బీటలుపడుతున్నాయా! ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇది నిజమేనని‌పిస్తున్నది. ప్రపంచంలో అత్యంత వేగవంతమైన వృద్ధిని నమో దు చేసుకుంటున్నదని భారతేనని నరేంద్ర మోదీ సర్కార్ చేస్తున్న ప్రచారం అంతావుత్తదేనని తేలిపోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ వృద్ధిరేటు 6.4 శాతానికి పరిమితంకానున్నదని స్వయంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. కరోనా తర్వాత ఇదే కనిష్ఠ స్థాయి వృద్ధిరేటు కానున్నదని అంచనా. తయారీ, సేవల రంగాలు నిరాశాజనక పనితీరు కనబర్చడం వల్లనే వృద్ధి మందగిస్తున్నదని నివేదికలో వెల్లడించింది. కరోనా దెబ్బకు 2020–21లో దేశ వృద్ధిరేటు మైనస్ 5.8 శాతంగా నమోదైన విషయం తెలిసిందే.



### ముందస్తు అంచనా ఇదే తొలిసారి..

దేశ వృద్ధిరేటు అంచనాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. గతంలో ఎప్పుడూ ముందస్తు అంచనాలను విడుదల చేయలేదు. మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిజర్వు బ్యాంక్ అంచనావేసిన 6.6 శాతం కంటే ఇది తక్కువగా ఉన్నది. అలాగే ఆర్థిక మంత్రిత్వశాఖ కూడా 6.5 శాతం నుంచి 7 శాతంగా ఉంటుందని అంచనాను వెల్లడించాయి. వచ్చే నెల 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న సార్వత్రిక బడ్జెట్ కంటే ముందు విడుదలైన ఈ ముందస్తు జీడీపీ అంచనాలు ఉపయోగపడనున్నాయి. తయారీ రంగ వృద్ధి 9.9 శాతం నుంచి 5.3 శాతానికి పడిపోనున్నదని ఈ అంచనాల్లో పేర్కొంది. అలాగే ట్రేడ్, హోటళ్లు, రవాణా, కమ్యూనికేషన్ రంగాలు కలుపుకొని 5.8 శాతం వృద్ధిని సాధించనున్నాయని వెల్లడించింది. మరోవైపు, వ్యవసాయ రంగం 3.8 శాతం వృద్ధిని నమోదు చేసుకోనున్నదని అంచనా. దేశ జీడీపీ 2024–25లో రూ.324.11 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. 2023–24లో రూ.295.36 లక్షల కోట్లుగా ఉన్నది.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

# మేక్‌మైట్రిప్ ప్రత్యేక ఆఫర్

## ఇంటర్నేషనల్ టికెట్లపై విడుతలవారిగా చెల్లింపులు

**న్యూఢిల్లీ,**

రవాణా సదుపాయాలు సమకూరుస్తున్న మేక్‌మైట్రిప్..కస్టమర్లను ఆకట్టుకోవడానికి వినూత్న ఆఫర్‌ను తెరపైకి తీసుకొచ్చింది. అంతర్జాతీయ ప్రయాణికులను ఆకట్టుకోవడంలో భాగంగా తమ ముందస్తు విమాన టికెట్ బుకింగ్ చేసుకున్నవారు ఒకేసారి చెల్లింపులు జరుపాల్సిన అవసరం లేదని, విడతలవారీగా చెల్లిస్తే సరిపోతున్నదని వెల్లడించింది. ముందస్తు బుకింగ్ చేసుకున్న సమయంలో విమాన టికెట్ చార్జీలో 10 శాతం నుంచి 40 శాతం మధ్యలో చెల్లిస్తే సరిపోతున్నదని, మిగతాది ప్రయాణానికంటే ముందు లేదా బుకింగ్ చేసుకున్న నాటినుంచి 45 రోజులు ఏది ముందువస్తే ఆ రోజు చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించింది.ఈ ఆఫర్‌ను ఎంచుకున్నవారు ఎలాంటి అదనపు చెల్లింపులు జరుపాల్సిన అవసరం లేదని పేర్కొంది. విమానయాన రంగంలో ఇలాంటి ఫీచర్ ప్రవేశపెట్టడం ఇదే తొలిసారని, ప్రయాణికులు తమ అంతర్జాతీయ రూట్లకోసం ఒకేసారి చెల్లింపులు జరుపాల్సి వస్తుండటంతో ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వీరికి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ స్కీంను ప్రవేశపెట్టినట్లు మేక్‌మైట్రిప్ చీఫ్ ఆపరేటింగ్ అధికారి సౌజన్య శ్రీవాత్సవ తెలిపారు.ముఖ్యంగా అతిపెద్ద కుటుంబాలు లేదా గ్రూపులు తమ అంతర్జాతీయ బుకింగ్‌లపై ఒకేసారి మొత్తం చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ కొత్త స్కీంతో వీరికి ప్రయోజనాలు కలుగనున్నాయన్నారు. ఎక్కువ మంది భారతీయులను అంతర్జాతీయ విమానాల బుకింగ్ చేసుకునేందుకు వీలుగా ఈ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. అంతర్జాతీయ రూట్లలో ప్రయాణించేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నదన్నారు.

# మైక్రోసాఫ్ట్ 3 బిలియన్ డాలర్ల పెట్టుబడి

## 2030 నాటికి కోటి మందికి ఏఐలో శిక్షణ

## కంపెనీ చైర్మన్, సీఈవో సత్య నాదెళ్ల వెల్లడి



**బెంగళూరు, అక్షిత ప్రతినిధి :**

మైక్రోసాఫ్ట్..భారత్‌లో క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధస్సును విస్తరించడానికి 3 బిలియన్ డాలర్లు(రూ.25 వేల కోట్లకు పైగా) పెట్టుబడులు పెట్టబోతున్నట్లు కంపెనీ చైర్మన్, సీఈవో సత్య నాదెళ్ల ప్రకటించారు. అలాగే 2030 నాటికి కోటి మందికి కృత్రిమ మేధస్సుపై శిక్షణ ఇవ్వనున్నట్లు బెంగళూరులో జరుగుతున్న కార్యక్రమంలో వెల్లడించారు. ఈ భారీ పెట్టుబడులతో ఏఐ ఆవిష్కరణలకు మరింత ఊతమివ్వనున్నదన్న ఆయన..ఎప్పటిలోగా పెట్టుబడులు పెడుతారనే విషయాన్ని స్పష్టంచేయలేదు. ప్రస్తుతం మైక్రోసాఫ్ట్..అజూరు బ్రాండ్‌తో క్లౌడ్ కంప్యూటింగ్ సేవలు అందిస్తున్నది. భారత్‌లో భవిష్యత్తులో ఏఐ నిపుణుల అవసరం పెద్ద సంఖ్యలో ఉంటుందని, కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడానికి యువత సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఇతర దేశాలతో పోలిస్తే భారత్ అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్నదన్నారు. దేశవ్యాప్తంగా వరల్డ్‌క్లాస్ ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేయడానికి సంస్థ సిద్ధంగా ఉన్నదని, దీంతో పరిశోధన రంగం పూర్తిగా మారిపోతున్నదని చెప్పారు.

# సంకల్పం ముందు పేదరికం చాలా చిన్నది

నల్గొండ, అక్షిత ప్రతినిధి :



సంకల్పం ముందు పేదరికం చాలా చిన్నదని నిరూపించాడు నల్గొండ యువకుడు. నల్గొండ జిల్లా, నల్గొండ మండలం శేషమ్మ గూడెంకు చెందిన బొల్లెద్దు గురునాథ్ ది అతి పేద కుటుంబం. రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి.తండ్రి సైదులు తాపీ మేస్త్రీ.తల్లి వ్యవసాయ కూలి.ఒక తమ్ముడు. రోజు పనికి వెళ్లి చెమటోడిస్తేనే కానీ పూట గడవని కుటుంభం వారిది. తినడానికి తిండి కూడా సరిగా లేని పరిస్థితుల్లో సైదులు బోలెద్దు గురునాథ్ ను కష్టపడి చదివించి ఒక పెద్ద అధికారిగా ఉద్యోగం సాధించేందుకు కారణమయ్యాడు. కాకతీయ యూనివర్సిటీ లో బి టెక్ సివిల్ ఇంజనీరింగ్ చదివిన గురునాథ్ ఎలాగైనా మంచి ఉద్యోగం సంపాదించి సమాజంలో ఒక ఉన్నత స్థానంలో ఉండి తన తల్లిదండ్రుల కష్టాలను తీర్చాలని నిశ్చయించుకున్నాడు . ఇందుకోసం నల్గొండ జిల్లా పరిషత్ స్టడీ సెంటర్లో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే నిమిత్తం చేరాడు. అనుకున్నట్లుగానే కష్టపడి చదివి టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ అధికారిగా ఉద్యోగం సంపాదించాడు. తనలాంటి నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారికి పేదరికం అడ్డు కాదని బోల్లెద్దు గురునాథ్ నిరూపించి తనలాంటి వారికి ఆదర్శంగా నిలిచాడు.బోల్లెద్దు గురునాథ్ టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ అధికారిగా ఎంపిక కావడం పట్ల శేషమ్మ గూడెం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మనల్ని మనం నమ్ముకోవడం, గట్టి ప్రయత్నం చేయడం,నిరంతర శ్రమ లాంటి సూత్రాలు పాటిస్తే తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఉన్నత స్థానాన్ని పొందవచ్చు అని బోలెద్దు గురునాథ్ అంటున్నాడు. తనకు టిపిబిఓగా ఉద్యోగం రావడం చాలా సంతోషంగా ఉందని , ఇందుకు తన తల్లిదండ్రులు ఎంతో కష్టపడ్డారని, వారి కష్టాన్ని చూసి చలించిపోయి తాను ఎలాగైనా ఉన్నత ఉద్యోగాన్ని సాధించాలని కష్టపడి చదివి ఈ ఉద్యోగాన్ని సాధించినట్లు చెప్పారు.తాను టిపిబీవో ఉద్యోగం వచ్చినప్పటికీ ఇంకా ఉన్నత ఉద్యోగాన్ని సాధించేందుకు కృషి చేస్తానంటున్నాడు గురునాథ్ తాను ఉద్యోగాన్ని పొందడానికి మరో కారణం జిల్లా పరిషత్ స్టడీ సెంటర్ అని గురునాథ్ అంటున్నాడు. నల్గొండ జిల్లా పరిషత్తు స్టడీ సెంటర్ తెలంగాణలోనే మంచి స్టడీ సెంటర్ అని ,ఇక్కడ అన్ని సౌకర్యాలు ఉన్నాయని, పేద విద్యార్థులకు చదువుతోపాటు, మధ్యాహ్న భోజనం సైతం ఇస్తున్నారని, స్టడీ సెంటర్ ను పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి అనుగుణంగా తీర్చిదిద్దడంలో జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి కృషి మరువలేనిదని, అలాగే జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి స్టడీ సెంటర్ లో సౌకర్యాల కల్పనకు ఎంతో కృషి చేశారన్నారు. తన లాంటి పేద విద్యార్థులకు తల్లిలా ఈ స్టడీ సెంటర్ నిలిచిందని, స్టడీ సెంటర్లో ఏలాంటి సౌకర్యాలకు లోటు లేదని అంతేకాక, ఇటీవల ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లక్ష 25 వేల రూపాయలతో స్టడీ సెంటర్ లో పోటీ పరీక్షలకు చదివే అభ్యర్థులకు అన్ని రకాల పుస్తకాలను ఏర్పాటు చేయించారని, నిరుపేద అభ్యర్థులు ఈ స్టడీ సెంటర్ ను ఉపయోగించుకోవాలని బొల్లెద్దు గురునాథ్ అంటున్నాడు.

# గురుకులాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో 60,000 సీట్లకు ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తుల ఆహ్వానం...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

జనగామ, అక్షిత ప్రతినిధి:



గురుకులాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో 5వ తరగతి ప్రవేశాలు, టీజీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ గౌలిదొడ్డి, అలుగునూరు సీఓఈలలో 9వ తరగతి ప్రవేశాలు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతుల్లో ఖాళీల కొరకు ప్రవేశాలు, టీజీటీడబ్ల్యూఆర్ఈఐఎస్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలలో 8వ తరగతి ప్రవేశాలు, టీజీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు 2025-26 విద్యా సంవత్సరానికి గాను కామన్ ప్రవేశ పరీక్షకు (ఇంగ్లీషు మీడియం) జిల్లా నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందు కోసం దరఖాస్తులను వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ లో మాత్రమే సమర్పించాలన్నారు. అలాగే దరఖాస్తులకు చివరి తేదీ వచ్చే నెల ఫిబ్రవరి 1 అని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23వ తేదిన ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకొనుటకు కావలసినవి: కులం సర్టిఫికేట్ నంబర్ ఆదాయ సర్టిఫికెట్ నంబర్ ఆధార్ కార్డు నంబర్ జనన సర్టిఫికేట్ ఫోటోలు... అదే విధంగా సర్టిఫికెట్స్ సత్వర జారీ కోసం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, ఈ సహాయ కేంద్రం 9052308621 నంబర్ లో సంప్రదించాలని కలెక్టర్ కోరారు.

# జనగామ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో...! రోడ్డు భద్రత మాసోత్సవాలు...!!



జనగామ, అక్షిత ప్రతినిధి:

రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా గురువారం రోజు దేవరపుల మండలంలోని బాల యేసు హై స్కూల్లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు... ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రవాణాధికారి జీవీఎస్ గౌడ్, కానిస్టేబుల్ వెంకటేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

భూదాన్ పోచంపల్లి, అక్షిత ప్రతినిధి:



పోచంపల్లి పురపాలక కేంద్రంలోని మోడల్ స్కూల్లో విద్యార్థుల నుంచి ప్రవేశాలకు ఆన్లైన్ లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపల్ ఎన్ నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 2025- 26 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి నుండి 10వ తరగతి మధ్యగల విద్యార్థులు ఈ నెల 6వ తేదీ నుండి ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. %ప్ట్రిజూ౯/వశ్రీఖఅస్త్రుఅఖుఎం.ఎస్రస్త్ర.స్త్రశీజ.ఱఅ 3??% దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు 125 రూపాయలు, ఇతర విద్యార్థులకు 200 రూపాయలు పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను ఏప్రిల్ 3 నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చన్నారు. 6వ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 13న ఉదయం 10 నుండి 12 గంటల వరకు మరియు అదే రోజు మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 4:00 వరకు 7వ తరగతి నుండి 10 వ తరగతి వరకు విద్యార్థులకు అడ్మిషన్లు నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

శాలిగౌరారం, అక్షిత న్యూస్ :




కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి ఇవ్వాలని శాలిగౌరారం మండలం ఇటుకులపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సుల్తాన్ యల్లయ్య కోరారు. గురువారం శాలిగౌరారం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యల్లయ్య మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ అధిష్టానం హామీ ఇచ్చిందని,ఇచ్చిన హామీని అధిష్టానం తక్షణమే అమలు చేయాలని కోరారు. రాజగోపాల్ రెడ్డి పార్టీ పరంగా కాకుండా, తన వ్యక్తిగతంగా కూడా ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నాడన్నారు. మంత్రి పదవి ఇస్తే పార్టీ బలోపేతం కాకుండా జిల్లా ఎంతో అభివృద్ధి చెందుతుందని యల్లయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.వెంటనే అధిష్టానం స్పందించి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.

# మొక్కలు నాటిన ఎన్ సిసి విద్యార్థులు

శాలిగౌరారం, అక్షిత న్యూస్ :

శాలిగౌరారం మండలం వల్లాల ప్రభుత్వ మోడల్ స్కూల్ లో గురువారం ఎన్ సిసి పరేడ్ కార్యక్రమంలో భాగంగా ఎన్ సిసి విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.పరేడ్ ఇంఛార్జి రాజు, స్కూల్ ఎన్ సిసి ఇంచార్జ్ కాసు సంధ్యారాణి, ఆంగ్ల ఉపాధ్యాయులు చిత్తలూరి సత్యనారాయణ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు, వీరితోపాటు ఉపాధ్యాయులు కుక్కడపు శ్రీనివాసు, కేతేపల్లి శ్రీను, దామెర్ల కృష్ణయ్య, సంపత్ కుమార్ పాల్గొన్నారు.





# భూసేకరణ ఆర్ ఆర్ (రీహాబిలిటేషన్ .. రీసెటిల్మెంట్) అథారిటీ కింద పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి...!

## ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి...!!





జనగామ, అక్షిత ప్రతినిధి:

గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, ఆర్%ది%ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి జిల్లాకు సంబంధించిన భూసేకరణలో భాగంగా ఆర్%ది%ఆర్ (రీహాబిలిటేషన్ %ది% రీసెటిల్మెంట్) అథారిటీ కింద పెండింగ్ పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, ఆర్%ది%ఆర్ కమిషనర్ మాట్లాడుతూ... జిల్లాలోని చర్లతండా, సత్యనారాయణపురం గ్రామాల్లో ఆర్%ది%ఆర్ సెంటర్ కింద పెండింగ్ లో ఉన్న భూముల చదును పనులను వేగవంతం చేసి, వారంలోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గ పరిధిలోని దేశాయ్ తండా గ్రామంలో కూలీలకు పెండింగ్ లో గల 50 శాతం బిల్లుల టోకెన్ నంబర్ తో వెంటనే నివేదికను సమర్పించాలని ఆర్డీఓకు సూచించారు. అదే విధంగా భూసేకరణలో భాగంగా ఆర్ %ది% ఆర్ కింద గల భూముల ఆమోదానికి సత్వరమే ప్రతిపాదనలు పంపించాలని, సంబంధిత హక్కు పత్రాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని, సీసీ రోడ్స్, తాగు నీరు, తదితర మౌలిక వసతుల కల్పనకు భూసేకరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని, అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు చేసి, టెండర్ లకు పిలవాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్న, యూనిట్ 1, 2 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఏడీ సర్వే అండ్ లాండ్స్ మన్యంకొండ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, నీటి పారుదల శాఖ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా చేస్తే... క్రిమినల్ కేసులు

## ఆక్రమణ భూములు స్వాధీనం





## తహసీల్దార్ హరిబాబు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామంలో సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిని గుర్తించి సర్వే నంబర్ 833లోని 1.30ఎకరాలను, సర్వే నంబర్ 626లోని భూములను గురువారం స్వాధీనం చేసుకున్నామని మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు తెలిపారు. స్వాధీనం చేసుకున్న భూమికి హద్దులు నిర్ణయించి ప్రభుత్వ భూమిని వాటికి దానిలో ప్రభుత్వ భూమిగా బోర్డులను పెత్తామని తహసిల్దార్ తెలిపారు. భూమిలోకి చొరబడితే, ఆక్రమిస్తె కఠిన చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. భూమి హద్దులకు ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. అదే విధంగా సర్వే నంబర్ 626లోని ప్రభుత్వ భూమిలో వేసిన వరి నాటును తొలగించాలని ఆయన తెలిపారు. ఆయన వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్లు సత్యనారాయణలు ఉన్నారు.

# డప్పు చప్పులతో దద్దరిల్లిన హుజూర్ నగర్




హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :


ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తలపెడుతున్న చలో హైదరాబాద్ ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వెయ్యి గొంతుల మహాప్రదర్శన విజయవంతం చేయాలని మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక, కవి, గాయకుడు మాదిగ ముద్దుబిడ్డ ఏపూరి సోమన్న కళాబృందం రథయాత్ర ప్రారంభమైనది. ఈ రథయాత్ర గురువారం సాయంత్రం హుజూర్ నగర్ పట్టణానికి చేరుకున్నది ఇక్కడ మాదిగలు, మాదిగ ఉప కులాలు బ్రహ్మరథం పట్టారు హుజూర్ నగర్ పట్టణంలో ఏపూరి సోమన్న రథయాత్ర రాకతో డప్పు చప్పులతో హుజూర్ నగర్ దద్దరిల్లిపోయింది. ఈ కార్యక్రమంలో ఏపూరి సోమన్న కళాబృందం లక్షా డప్పులు వేల గొంతులు వెయ్యరా దండోరో పాట తో యువత ఉత్సాహంతో ఉర్రూతలు ఊగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ తలపెడుతున్న లక్ష డబ్బులు వేల గొంతుల మహాప్రదర్శనను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధమైనదని కొంతమంది వ్యక్తులు కావాలని ఎస్సీ వర్గీకరణ అడ్డుకుంటున్నారని తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణను అమలు చేసి కొత్త నోటిఫికేషన్ వెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,మండల నాయకులు,గ్రామ నాయకులు, యువకులు,కవులు,కళాకారులు పెద్ద ఎత్తున ప్రజలు పోటెత్తారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com





## రక్తపాతాలే తప్ప రక్త సంబంధాలుండవు..

### ట్రైలర్‌తో హైప్ పెంచేస్తున్న వరుణ్ సందేశ్ రాచరికం టీం

వరుణ్‌సందేశ్, విజయ్‌శంకర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'రాచరికం' అప్సరా రాణి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సురేష్ లంకపల్లి దర్శకత్వం వహిస్తున్నాడు. రాచరికం ఫిబ్రవరి 1న గ్రాండ్‌గా విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో మూవీ ట్రైలర్‌ను ఇవాళ డైరెక్టర్ మారుతి లాంచ్ చేయగా.. నెట్టింట మంచి స్పందన రాబట్టుకుంటోంది. రాచకొండ ఒక అడవి లాంటి దప్పా. ఈడ బలంతో పోరాడే పులులు.. బలగంతో పోరాడే ఏనుగులు.. ఎత్తుకుపైఎత్తేసే గుంట నక్కలు.. కాసుకొని కాటేసే విషసర్పాలుంటాయి. ఆదిపత్యం కోసం జరిగే పోరులో రక్తపాతాలే తప్ప రక్త సంబంధాలుండవంటూ సాగుతున్న డైలాగ్స్‌తో మొదలైంది ట్రైలర్. సినిమా ఎలా ఉండబోతుందో ట్రైలర్‌లోని డైలాగ్స్ హింట్ ఇచ్చేస్తూ క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. అప్సర రాణి ఓ వైపు గ్లామర్ డోస్ పెంచుతూనే.. మరోవైపు యాక్టింగ్‌తో అదరగొట్టేయబోతున్నట్టు ట్రైలర్ చెబుతోంది.



## ఆ సన్నివేశాలను తొలగించండి

అభిమన్యు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది కన్నడ భామ రమ్య. ఈ మాజీ మైసూరు ఎంపీ తాజాగా కోర్టును ఆశ్రయించింది. 2023లో రిలీజైన కన్నడ కామెడీ డ్రామా. రమ్య కామియో రోల్‌లో మెరిసింది. అయితే తన అనుమతి లేకుండా ఈ సినిమాలో ఉపయోగించిన సీన్లను తొలగించాలని నిర్మాతలను కోరుతూ బెంగళూరులోని కమర్షియల్ కోర్టు కాంప్లెక్స్‌ను ఆశ్రయించింది. ట్రైలర్‌తోపాటు సినిమాలోని పుటేజీలో కొన్ని సన్నివేశాలను తన ప్రమేయం లేకుండా వాడారని రమ్య ఫిర్యాదులో పేర్కొన్నది. నిర్మాతలు అనుమతి లేకుండా వాడిన తన వీడియోలను తొలగించడమే కాకుండా.. తనకు కోటి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఈ విషయమై నిర్మాతలకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన తన సీన్లు తొలగించడం, ఎలాంటి యాక్షన్ తీసుకోవడం కానీ చేయలేదని రమ్య ఆరోపించింది. సినిమాలోని తన సన్నివేశాలను తొలగిస్తే కేసును వెనక్కి తీసుకుంటానని కూడా రమ్య చెప్పినట్టు ఇండస్ట్రీ సర్కిల్ టాక్.

## రెడ్ డ్రెస్సులో ఎద అందాలతో కవ్విస్తున్న ధనశ్రీ వర్మ

## నేను ఎవరినీ ఉద్దేశించి అలా వ్యాఖ్యలు చేయలేదు : రాజేంద్రప్రసాద్

టాలీవుడ్ సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ ఇటీవల అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమాపై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఓ సినిమా ప్రమోషన్ ఈవెంట్‌లో భాగంగా ఆయన మాట్లాడుతూ.. వాడెవడో ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే దొంగ (పుష్ప సినిమాలో అల్లు అర్జున్ పాత్ర).. వాడు హీరో.. ప్రస్తుతం హీరోల్లో అర్థాలు మారిపోయాయి.. నాకున్న అదృష్టం ఏంటంటే 48 సంవత్సరాలుగా నేను సమాజంలో మన చుట్టూ ఉన్న ట్వంటి పాత్రలతో డిఫరెంట్ హీరో అనిపించుకున్నా.. అంటూ కామెంట్ చేశాడు. అయితే నటకిరీటి చేసిన వ్యాఖ్యలు ముదరడంతో తర్వాత క్లారిటీ ఇచ్చాడు. తాను అల్లు అర్జున్‌ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేయలేదని తెలిపాడు. అల్లు అర్జున్ నా కొడుకు లాంటి వాడు.



## ఎమర్జెన్సీ సినిమాకు ప్రియాంకాగాంధీని ఆహ్వానించిన కంగనా రనౌత్

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఎమర్జెన్సీ'. దివంగత భారత ప్రధాని ఇందిరాగాంధీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఈ సినిమాలో ఇందిరాగాంధీగా కంగనా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం గతేడాది ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. అనుకోని కారణాల వలన వాయిదా పడింది. అయితే రీసెంట్‌గా సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జనవరి 17న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను కూడా పంచుకుంది. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా 10 రోజులే ఉండడంతో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది కంగనా. ఈ క్రమంలోనే 'ఎమర్జెన్సీ' సినిమాను చూడాలని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీని ఆహ్వానించినట్లు కంగనా తెలిపింది. పార్లమెంటులో ప్రియాంక గాంధీని కలిశాను. ఆమెని కలిసిన అనంతరం నేను చెప్పిన మొదటి మాట.. ఆప్కో ఎమర్జెన్సీ దేఖ్నీ చాహియే (మీరు ఎమర్జెన్సీ సినిమాని చూడాలి). మీకు ఇది బాగా నచ్చుతుంది అంటూ ప్రియాంకాకు చెప్పాను. అయితే ఈ విషయంలో ప్రియాంక కూడా సున్నింతంగా స్పందిస్తూ.. అవును కావచ్చు అంటూ తెలిపినట్లు కంగనా చెప్పుకోచ్చింది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ప్రియాంకకు నాన్నమ్మ అవుతుందన్న విషయం తెలిసిందే. విధించిన విషయం తెలిసిందే. ఈ సమయంలో భారత ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోన్నారు.



## రజినీ కూలీ సినిమా వాయిదా

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం కూలీ సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్నాడని తెలిసిందే. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. తలైవా నెక్స్ట్ షూటింగ్ షెడ్యూల్ కోసం థాయ్‌లాండ్‌కు కూడా పయనమయ్యాడు. కూలీ 70 శాతం షూటింగ్ పూర్తయిందని.. నెక్స్ట్ షెడ్యూల్ జనవరి 13 నుంచి జనవరి 28 వరకు కొనసాగుతుందని కూడా చెప్పాడు. కూలీ చిత్రాన్ని 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అయితే కూలీ అనుకున్న సమయానికి రావడం లేదన్న వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ మూవీని ఆగస్టు 14న విడుదల చేస్తున్నారంటూ ఓ అప్‌డేట్ ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇదే నిజమైతే ఇంతకీ కారణమై ఉంటుందనేది తెలియాల్సి ఉంది. మరి దీనిపై మేకర్స్ ఏదైనా స్పష్టత ఇస్తారేమో చూడాలి. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ వార్ 2 కూడా ఇదే రోజు విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్టు బీటౌన్ సర్కిల్ సమాచారం.



# బిజెపినూతన మండల అధ్యక్షులుగా రెండవసారి దాచేపల్లి నర్సింహా ఏకగ్రీవ ఎన్నిక

– జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మంటిపల్లి శ్రీశైలం




**నాంపల్లి, అక్షిత న్యూస్:**

నాంపల్లి బిజెపి మండలం నూతన అధ్యక్షులుగా రెండవసారి దాచేపల్లి నర్సింహా జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మంటిపల్లి శ్రీశైలంను ఎకగ్రీవంగా నియమిస్తూ జిల్లా సంస్థగత ఎన్నికల అధికారి కట్ట సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో దాచేపల్లి నర్సింహా మంటిపల్లి శ్రీశైలం మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి కి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి కి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.రానున్న స్థానిక ఎన్నికలో బిజెపి పార్టీని గ్రామ స్థాయిలో గెలిపించే విధంగా పని చేస్తమాన్నారు. దేశం కోసం ధర్మం కోసం నమ్మిన సిద్ధంతం కోస భారతీయ జనతా పార్టీ పని చేస్తుందని అన్నారు. నేషన్ ఫస్ట్ పార్టీ నెక్స్ట్ సెల్ఫ్ లాస్ట్ అనే అంత్యోదయ సిద్ధంతం కోసం పని చేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని కొనియాడారు.

# నల్లగొండ జిల్లాలో దొంగలు బీభత్సం

**నల్లగొండ, అక్షిత ప్రతినిధి :**

: నల్లగొండ జిల్లాలో దొంగలు బీభత్సం సృష్టించారు. వరుస దొంగతనాలకు పాల్పడుతూ అందిన కాడికి దోచుకొని పరారయ్యారు. వివరాల్లోకి వెళ్తే..మునుగోడు మండల కేంద్రంలో దొంగలు హడలెత్తించారు. వరుసగా ఐదు చోట్ల చోరీకి పాల్పడ్డారు. దుండగులు తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దోపిడీకి పాల్పడ్డారు. మండల కేంద్రానికి చెందిన నాగరాజు స్వీట్ హౌస్‌లో రూ.70,000 నగదు, వారి ఇంట్లోనే 12 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. వడ్డెర గూడెంకు చెందిన ముద్దంగుల నర్సింహా ఇంట్లో రెండు లక్షల యాభై వేల నగదు అపహరించినట్లు సమాచారం. ఇదే గ్రామానికి చెందిన రాసమల్ల శ్రీరాములుకు చెందిన బైక్ అపహారణకు గురైంది. మునుగోడు లోని వెనిగల పురుషోత్తమ్ ఇంట్లో రూ.60,000 నగదు, అరకిలో వెండి ఎత్తుకెళ్లారు. ఫారెస్ట్ ఆఫీస్‌లో సైతం దొంగతనం జరుగడం విశేషం. కాగా, వరుస దొంగతనాలతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. నిందితులను త్వరగా పట్టుకొని రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

# ఆర్ బి ఇండస్ట్రియల్ జిన్నింగ్ మిల్‌లో భారీ అగ్ని ప్రమాదం

**కుమ్రం భీం ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి :**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఇందానీ ఎక్స్ రోడ్ వద్ద గల ఆర్ బి ఇండస్ట్రియల్ జిన్నింగ్ మిల్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పత్తి లోడుతో వచ్చిన వాహననికి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని వాహనంలోని పత్తితో పాటు మిల్లులో ఉన్న పత్తి దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# విద్యాశాఖ సెక్రెటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారిణి యోగితా రాణా

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

విద్యాశాఖ సెక్రెటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారిణి యోగితా రాణా నియమితులయ్యారు. 2003 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రాణా.. ప్రస్తుతం సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా భాద్యతలు నిర్వహిస్తున్నారు. అయితే విద్యాశాఖ సెక్రెటరీగా ఉన్న బుర్రా వెంకటేశంను రాష్ట్ర ప్రభుత్వం గతేడాది డిసెంబర్‌లో టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా నియమించింది. దీంతో ఎన్ శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. తాజాగా యోగితా రాణాను సెక్రెటరీగా నియమించడంతో శ్రీధర్‌ను ఆ బాధ్యతల నుంచి విద్యాశాఖ రిలీవ్ చేసింది. కాగా, ఎన్. శ్రీధర్‌కు గనుల శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. అదేవిధంగా 2006 బ్యాచ్‌కు చెందిన కే. సురేంద్ర మోహన్‌ను రవాణా శాఖ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు జారీచేశారు. యోగితా రాణా.. 2003 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి. 2002లో సివిల్ సర్వీసెస్‌లో మూడో ప్రయత్నంలో ఐఆర్‌టీఎస్‌కు ఎంపికయ్యారు. 2003లో సివిల్స్‌లో నాలుగో ప్రయత్నంలో ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించడంతో విశాఖ జిల్లాలో ఏడాదిపాటు శిక్షణ తీసుకున్నారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్‌గా, రంపచోడవరం ఐటీడీఏ పీఓగా పనిచేశారు. ఆ తర్వాత యూఎన్‌డీపీలో మూడున్నరేండ్లు బాధ్యతలు నిర్వహించారు. 2017లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తూ 'ఈ–నామ్' అమలులో జాతీయ స్థాయిలో ప్రధాని మోదీ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.

# అలా అయితే ఇండియా కూటమి ముగించండి : ఒమర్ అబ్దుల్లా

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం పార్లమెంట్ ఎన్నికల వరకే అయితే 'ఇండియా' కూటమి పొత్తును ముగించాలని సూచించారు. ఆ కూటమికి నాయకత్వం, ఎజెండా వంటివి ఏమీ లేకపోవడాన్ని ఆయన విమర్శించారు. 'ఇండియా' కూటమిలో భాగమైన ఆప్, కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేయడంపై గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఒమర్ అబ్దుల్లా సమాధానమిచ్చారు. 'దీని గురించి నేను ఏమీ చెప్పలేను. ఎందుకంటే ఢిల్లీ ఎన్నికలతో మాకు సంబంధం లేదు. ఆప్, కాంగ్రెస్, క్షేత్రస్థాయిలో ఉన్న ఇతర పార్టీలు బీజేపీని ఎలా ఎదుర్కోవాలో నిర్ణయించుకోవాలి' అని అన్నారు.

# "భూభారతి"కి ఓకే

## గవర్నర్ ఆమోదముద్ర
## త్వరలోనే చట్టం అమల్లోకి
## ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు
## రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

చారిత్రాత్మకమైన భూ భారతి చట్టాన్ని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదించిన నేపథ్యంలో వీలైనంత త్వరలో ఈ చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగింది. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా భూభారతి చట్టాన్ని రూపొందించామని , ఈ చట్టాన్ని ఆమోదించిన గవర్నర్ కి ప్రభుత్వం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు. అలాగే ఈ చట్టం తీసుకురావడానికి అన్నివిధాలా సహాయ సహకారాలు అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నా సహచర మంత్రి వర్గ సభ్యులందరికీ , ప్రజాప్రతినిధులు , రాత్రనకా, పగలనకా పనిచేసిన అధికారులు, సిబ్బందికి అలాగే ఈ చట్టానికి పలు సలహాలు సూచనలు ఇచ్చిన మేధావులకు రాష్ట్ర భూయజమానుల తరపున ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ చట్టంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. వీలైనంత త్వరలో ఈ చట్టాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు

గవర్నర్ ఆమోదించిన భూభారతి బిల్లు కాపీని గురువారం నాడు సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెవెన్యూ చట్టం –2020 వల్ల తెలంగాణ రాష్ట్రంలో సామాన్య ప్రజలు, రైతులు అనేక సమస్యలు ఎదుర్కోన్నారు . ఈ చట్టం తీసుకువచ్చి మూడు సంవత్సరాలు గడచినా కూడా విధివిధానాలను రూపొందించలేదు. భూ సమస్యలేని గ్రామం తెలంగాణలో లేదు. గత ప్రభుత్వం తమ వ్యక్తిగత స్వార్ధం కోసం ప్రయోజనాల కోసం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా చిన్నాభిన్నం చేసింది. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే కొందరికే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు అందించడానికి మా ప్రభుత్వం విస్తృతమైన చర్యలు చేపట్టింది. గ్రామాలలో రెవెన్యూ పాలనను చూడడానికి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని ఇందుకు సంబంధించిన కసరత్తు కొలిక్కివచ్చింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలి, రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్నదే ఈ ప్రభుత్వ ఆకాంక్ష. ప్రజాపాలనలో ప్రజలు కేంద్రబిందువుగా మా ప్రభుత్వ నిర్ణయాలు, ఆలోచనలు ఉంటాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని సామన్య ప్రజలు సంతోషపడేలా రెవెన్యూశాఖలో అధికారులు, సిబ్బంది సమిష్టిగా పనిచేయాలి అని అన్నారు.

# కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు




## ఘటనపై ఆరా.. క్షతగాత్రులకు పరామర్శ
## బాధ్యత సక్రమంగా నెరవేర్చరా? : చంద్రబాబునాయుడు

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

తిరుపతి ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న రాత్రి తిరుపతిలోని వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల పంపిణీలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందగా మరో 48 మంది గాయపడ్డారు. ఘటనలో గాయపడ్డ క్షతగ్రాతులను పరామర్శించేందుకు గాను గురువారం విజయవాడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో తిరుపతికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని సందర్శించి అక్కడ ఉన్న అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వేలాది మంది టోకెన్ల కోసం వస్తారని తెలిసికూడా అందుకు అనుగుణంగా ఎందుకు ఏర్పాట్లు చేయలేదని ప్రశ్నించారు. అధికారులకు బాధ్యతలు ఇస్తే వాటిని సక్రమంగా నెరవేర్చే బాధ్యత లేదా అంటూ టీటీడీ ఈవో, కలెక్టర్, ఎస్పీలపై మండిపడ్డారు. ఎందుకు జరిగింది ఈ ఘటన అంటూ నిలదీశారు. తమాషాగా ఉందా? పద్దతి ప్రకారం పనిచేయడం నేర్చుకోండి అంటూ చురకలంటించారు. క్యూలైన్ స్థలం వద్ద 2వేల మంది మాత్రమే ఉండేందుకు సరిపడ స్థలముంటే 2500 మంది ఎలా అనుమతిచ్చారని ,ఉదయం నుంచి టోకెన్లు జారీ చేస్తుండగా ఈ ఒక్క కేంద్రంలోనే రాత్రి ఎందుకు ప్రారంభించారని ప్రశ్నించారు. భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చాక ఏం చేశారని అన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈవో మాట్లాడుతూ భక్తులు కూర్చున్నప్పుడు పరిస్థితి బాగానే ఉందని, బయటకు వదిలేప్పుడు ఒక్కసారిగా పరిస్థితి అదుపు తప్పిందని వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా సహాయ చర్యలు, అంబులెన్స్‌ల గురించి చంద్రబాబు ఆరా తీశారు.

# ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ

**భువనేశ్వర్, అక్షిత ప్రతినిధి :**

విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్‌ఆర్‌ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది. ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు. 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు. తమ చారిత్రాత్మక మూలాలను టచ్ చేసే రీతిలో ఈ రైలు రూట్‌ను క్రియేట్ చేశారు. ఢిల్లీ నుంచి బయలుదేరిన రైలు.. ఆ తర్వాత అయోధ్య చేరుకుంటుంది. అక్కడ నుంచి పాట్నా, గయా, వారణాసి, మహాబలిపురం, రామేశ్వరం, మధురై, కొచ్చి, గోవా, ఎక్తా నగర్(కేవడియా), అజ్మీర్, పుష్కర్, ఆగ్రా పట్టణాలను ఆ రైలు చుట్టువస్తుంది. ఈ రైలులో 156 మంది ప్రయాణికుల ట్రావెల్ చేసే అవకాశం ఉంటుంది. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్‌సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు. వివిధ దేశాల్లోని భారతీయ ఎంబసీల నుంచి ఈ రైలు ప్రయాణికుల కోసం దరఖాస్తు చేశారు. తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు. విదేశాంగ శాఖ ప్రకారం.. రైలు టూరుకు చెందిన అన్ని ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఆయా దేశాల నుంచి ఇండియాకు వచ్చే ప్రవాసీల రిటర్న్ విమాన ఖర్చులో 90 శాతం కూడా ప్రభుత్వమే పెట్టుకోనున్నది. ప్రయాణికులు కేవలం 10 శాతం ఛార్జీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైలులో టూర్ చేసే వారికి 4స్టార్ హోటల్ అకామిడేషన్ ఇవ్వనున్నారు. రైలు ఆవిష్కరణ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఓ ట్వీట్ చేశారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## వయో పరిమితి పెంచడం నిరుద్యోగులకు భారం



వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 10 జనవరి 2025 పేజీలు : 8


# 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి

### జిల్లా పంచాయతీ అధికారి వెంకటయ్య

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఫిబ్రవరి ఆఖరుకల్లా 100 శాతం హౌజ్ టాక్స్ వసూలు చేయాలని నల్లగొండ జిల్లా పంచాయతీ అధికారి వెంకటయ్య కోరారు. మిర్యాలగూడ మండల ప్రజా పరిషత్తు కార్యాలయం మీటింగ్ హాలులో మిర్యాలగూడ, అడవిదేవులపల్లి, దామరచర్ల మండలాల మండల పంచాయతీ అధికారులతో పంచాయతీ కార్యదర్శులతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ అందులో ప్రతి ఇంటి యజమానికి డిమాండ్ నోటీసు అందజేసి టాక్స్ కలెక్షన్ వంద శాతం ఫిబ్రవరి వరకు చేయాలని వసూలు చేసిన మొత్తాన్ని ట్రెజరీలో జమ చేసి ఆన్లైన్లో అప్డేట్ చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వ హాస్టల్లో క్లీనింగ్ గ్రామపంచాయతీ ద్వారా నిర్వహించి వాటికి నీటి వసతి...మిగతా 2లో



# ఆర్పిలు సమర్థవంతంగా పని చేయాలి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మున్సిపల్ పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమం (మెప్మా) రిసోర్స్ పర్సన్లకు సిఏ వి.సత్యనారాయణ అండ్ కంపెనీ సిఎల ఆధ్వర్యంలో గురువారం స్థానిక కళాభారతి మినీ ఆడిటోరియం ఆవర ణలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అం దజేసి సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలనలో ఆర్పిలు సమర్ధవంతంగా పని చేయాలని కోరారు. కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్, నిర్వాహకులు సత్యనారా యణ, ఆర్పిల రాష్ట్ర అధ్యక్షులు జాజుల చంద్రకళ, ఆర్పీలు సరిత, ఝా న్సి, వినోద, ప్రసన్న, పద్మ, నాగమణి, రాజేశ్వరి,భవానిలు పాల్గొన్నారు.





## కస్తూరిబా పాఠశాల ఆకస్మిక తనిఖీ

వార్త 8లో



## పదవీ విరమణ చేసిన హెూంగార్డ్ ను సత్కరించిన సిపి

వార్త 8లో



## ఉపాధ్యాయులుగా విద్యార్థులు

వార్త 8లో

# 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పైపులైను ద్వారా కల్పించాలన్నారు. గ్రామ ప్రజలకు కూడా పైపులైన్ ద్వారా రక్షిత మంచినీళ్లు సరఫరా చేయాలన్నారు. ప్రతి గ్రామంలో శానిటేషన్ పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని మురుగు కాలువలు ప్రతిరోజు శుభ్రం చేయాలని ప్రతి ఇంటి నుంచి తడి చెత్త పొడి చెత్త సేగ్రిగేషన్ షెడ్ కు తరలించాలని కంపోస్టు ఎరువు తయారు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో వైకుంఠ ధామంలను ఉపయోగంలోకి తీసుకురావాలని లోపల బయట పరిశుభ్రం చేయించి మొక్కలను నాటాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ లో నాటిన మొక్కలకు పాదులు చేయించి ఇప్పటినుండి క్రమం తప్పకుండా నీళ్లు పోసి మొక్కలను సంరక్షించాలని కోరారు. పెంపుడు కుక్కలు, వీధి కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ చేయించాలని వాటికి సంతాన నియంత్రణ కొరకు స్టెరిలైజేషన్ నల్గొండలో చేయించాలని ఈ విషయం ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కొత్తగా నిర్మించే ఇండ్లకు పర్మిషన్లు ఇవ్వాలని పర్మిషన్ ఫీజు వసూలు చేయాలన్నారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్లు కండిషన్లో ఉంచాలన్నారు. సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, మండల పరిషత్తు అభివృద్ధి అధికారి ఎం.శేషగిరి శర్మ, మండల పంచాయతీ అధికారులు మాతంగి రమేష్, మోహిని, శ్రీకాంత్ రెడ్డి, ఆయా మండలాల గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా నిలవాలి

## రెడ్డి సంక్షేమ సంఘం సేవలు ముమ్మరం చేయాలి

## ఎంపీ రఘువీర్ రెడ్డి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

సమాజంలో నిరుపేదలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని నల్లగొండ ఎంపీ కొందూరు రఘువీర్ రెడ్డికోరారు. గురువారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి రెడ్డి సంక్షేమ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. తొలుత సంఘం ఆధ్వర్యంలో ఎంపీ ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ రెడ్డి సంక్షేమ సంఘం గత ఏడేళ్లుగా ఎంతోమంది పేదలకు అండగా నిలుస్తుందని పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ అందించి వారి అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్నారని ముమ్ముందు కూడా సేవా కార్యక్రమాలను విస్తృతం చేసి పేదలకు అండగా నిలవాలని సూచించారు సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కంచర్ల అనంతరెడ్డి, అనుముల మధుసూదన్రెడ్డి, శాగా జలంధర్రెడ్డి, వంగాల నిరంజన్రెడ్డి , గంట సంతోష్ రెడ్డి, పాప చెన్నారెడ్డి, మన్నెం బుచ్చిరెడ్డి, ఉపేందర్రెడ్డి , నరసింహారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నరేందర్ రెడ్డి ,వెంకట్రెడ్డి, విజయేందర్ రెడ్డి , యాదగిరిరెడ్డి ఉన్నారు.

# బిజెపి నూతన మండల అధ్యక్షులుగా సహ యోగి రావుల జానకి రావు.

**మంగపేట, అక్షిత న్యూస్ :**

ములుగు జిల్లా మంగపేట మండలం లోని రావుల జానకిరావు మండల అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు ములుగు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి పెసరు విజయ్ చందర్ రెడ్డి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో ప్రకటించారు , ఈ కార్యక్రమంలో సహాయోగి రావుల జానకిరావు మాట్లాడుతూ ఈరోజు మారుమూల ప్రాంతాలలో కూడా సభ్యత్వాలు చేయగలుగుతున్నామంటే దేశంలో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు దేశం పైన ప్రజలపైన మోడీ కి ఉన్న ప్రేమే ఇందుకు నిదర్శనం అని అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మరియు బీజేపీ ని మోడీ ఇంకా



బలపరచి దేశ అభ్విద్ధిలో భాగస్వామ్యులు కావాలని మరియు మండలం లోని బీజేపీ కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం కష్టపడి అత్యధిక సీట్లు బిజేపి అభ్యర్థులు గెలవడానికి సిద్ధంగా ఉండి సత్తా చాటాలని ఆయన అన్నారు.

# మంత్రి పొన్నంకు శుభాకాంక్షలు తెలిపిన నాగపురి

**చేర్యాల జనవరి 9 అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని గురువారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్.



# ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.



**మంగపేట, అక్షిత న్యూస్ :**

ములుగు జిల్లా మంగపేట మండలంలో రాజుపేట గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యంగ్ స్కాలర్స్ ఫౌండేషన్ సౌజన్యంతో ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ ములుగు వారి ఆధ్వర్యంలో గ్రంధాలయం ఏర్పాటు చేశారు. పింగళి నాగరాజు 25 వేల రూపాయల విలువైన గ్రంథాలయ పుస్తకాలు 30- కుర్చీలు, మూడు రాక్స్ (బీరువాలు)లను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎర్రం సుమతి ట్రస్ట్ చైర్మన్ పింగళి నాగరాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ లు కలసి ప్రారంభించారు. గ్రంధాలయ ఆవిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ములుగు జిల్లాలో ఉన్న రాజుపేట పాఠశాలకు ఇంత విలువైన పుస్తక బాండాగరాన్ని అందించినందుకు ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ నాగరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు విజ్ఞాన సర్వస్వాన్ని వారి మెదళ్లలో లో నింపడమే ప్రధాన లక్ష్యంగా భావించి ఈ పుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు. కోట్ల విలువైన ధనాన్ని అయినా కొన్ని రోజులకు తింటుంటే కరిగిపోతుంది కానీ విజ్ఞాన భాండాగారం ఎన్ని రోజులైనా ఎంతమందికి అందించిన తరగదు అనే సదుద్దేశంతో ఏజెన్సీలో అందునా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల మీద ఇంతటి అభిమానాన్ని విజ్ఞాన సర్వస్వాన్ని గ్రంథాలయ బండాగారాన్ని అందించాలన్న చక్కటి ఆలోచనతో మంచి లక్ష్యంతో పాఠశాలకు విలువైన పుస్తకాలను అందించినందుకు నాకు చాలా ఆనందాన్నిచ్చింది అని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ దయానంద్ యోగ గురువు రాంబాబు పాఠశాల ఉపాధ్యాయులు మద్దెల నాగమణి, శివ నాగేంద్ర ప్రసాద్, శనిగరపు జమున, అనుమ పావని, భూక్యమహాదేవి, దాట్ల పద్మ, వజ్జ సుజాత ,డి ప్రవీణ్ కుమార్, గుండారపు శ్రీనివాస్, అల్లం శ్రీనివాస్ చీపురు రామారావు, కారం గణేష్, రసమల సురేందర్, టి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులుగా ఎన్నికైన కైతాపురం జితేందర్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు శ్రీ సామ రంగారెడ్డి చేతుల మీదుగా భారతీయ జనతా పార్టీ హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులుగా ఎన్నికైన పత్రాన్ని స్వీకరించిన కైతాపురం జితేందర్, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులుగా ఎన్నికైన కైతాపురం జితేందర్ మాట్లాడుతూ... హఫీజ్పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులుగా ఎన్నిక చేసినందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి, రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు సామ రంగారెడ్డి కి, శేర్లింగంపల్లి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే



ఎం.రవికుమార్ యాదవ్ కి , శేరిలింగంపల్లి అసెంబ్లీ సీనియర్ నాయకులకు మరియు బీజేపీ అధిష్ఠానం నాపై నమ్మకం ఉంచి హఫీజ్ పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులుగా ఎన్నిక చేసినందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు, డివిజన్ లో బీజేపి పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని, డివిజన్ లోని సమస్యలపై పోరాటం చేస్తూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానాని ఈ సందర్భంగా బిజెపి హఫీజ్ పేట్ డివిజన్ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అని అన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్







**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:**

శంషాబాద్ మున్సిపాలిటీ లో 80 లక్షల వ్యయం తో నిర్మించబడిన ఉచిత డయాలిసిస్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఆజరైనఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ , వారితో పాటు ఈ కార్యక్రమం లో శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి , కౌన్సిలర్ లు కో అప్షన్ మెంబర్లు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయిబ్రాహ్మణ సంఘ నాయకులు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర నాయిబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు నిన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో జాయిన్ అయినారు.ఈ సందర్భంగా వారిని పార్టీలోకి సరంగా ఆహ్వానించి అభినందనలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు నగర కాంగ్రెసు కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి లు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పోట్ల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ దుబ్బకుల వెంకటప్పయ్యని మాదారపు హరినాథ్ ను పట్ల ఆహ్వానించి నాయిబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గా వెంకటప్పయ్యని నియమించారు ఇది తక్షణమే అమల్లోకి వస్తాయని తెలియజేసినారు.అందరు కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ రషీద్ లు పాల్గొన్నారు.నాయి బ్రాహ్మణ నాయకులు కాంగ్రెస్ కండువాలు



కప్పుకొని కాంగ్రెసు తీర్థం పుచ్చుకున్నా వారి లో రామారావు ఆవుదుర్తి శేఖర్ యం.రమేష్, యం రిషి యం రాజేష్ యం సరోజ జీ లోకేష్ జీ మల్లిక ఆర్.చరణ్ వెళ్ళమండల్ పద్మ దినకొండ స్వప్న తురక హేమ జంపాల నాగశ్రీ బలబతుల పార్వతమ్మ జంపాల సుధాకర్ నరసమ్మ దాడిగల ఉపేంద్రమ్మ వి చంద్రవెంకటేశ్వరరావుఏన్కూరు మండలం దుబ్బాకుల వెంకటప్పయ్య కొనిజర్ల మండలం గుడివిడ వెంకటేశ్వర్లు చింతకాని మండలం సూత్రపు రాంబాబు వైరా మండలం కేతవరపు నారాయణ వివిధ మండలాల కార్యదర్శులు ఖమ్మం అర్బన్ జంపాల రామకృష్ణ కూసుమంచి ఆళ్లగడప నాగభూషణం తుముల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత నియమాలను పాటించాలి

**చేర్యాల జనవరి 9 అక్షిత ప్రతినిధి:**

జాతీయ రోడ్డు భద్రత మా సోత్సవాలు సందర్భంగా, గురువారం చేర్యాల రవాణా శాఖ కార్యాలయం వద్ద మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ .క్రిస్టోఫర్ మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితముగా గమ్యస్థానాలను చేరుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడప రాదని, మరియు ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్టు ఉపయోగించాలని, వెహికల్స్ నడిపే వారికి అతివేగం ప్రమాదకరం అని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ జితేందర్ రెడ్డి, కానిస్టేబుల్ విక్టోరియా, హెూం గార్డ్ నరేష్ ,కంప్యూటర్ ఆపరేటర్ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.




# గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో విద్యా సామాగ్రి పంపిణీ



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం బాణాపురం తండా గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో ప్రవాస భారతీయుల దినోత్సవం సందర్భంగా 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న బాలబాలికలకు నోట్బుక్స్ మరియు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిల్వరెడ్డి బాణాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ షేక్ జానీ అంగన్వాడి టీచర్ జయ భారతి, సూరేపల్లి జ్ఞానరత్నం పల్లెపొంగు భూషణం ( కండక్టర్) అమరబోయిన నవీన్ మాజీ సర్పంచ్ శ్రీరాములు మాజీ ఉపసర్పంచ్ సూర్యం, బానోతు పవన్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నాం..

## ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ హమీద్ పటేల్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

ప్రతి బస్తీ, కాలనీలలో అవసరమైన డ్రైనేజీ, త్రాగునీరు, రోడ్ల పనుల అభివృద్ధికి అన్ని విధాలు కృషి చేస్తామని కార్పొరేటర్ హమీద్ పటేల్ కొండాపూర్ డివిజన్ పరిధిలోని గోల్డెన్ తులిప్ ఎస్టేట్స్ లో 28 లక్షలు అంచనా వ్యయంతో, సాయి నగర్ దర్గా లో 20 లక్షలు అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనుల కు గురువారం రోజు పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ , కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, స్థానిక నాయకులు ప్రజలతో కలసి శంకుస్థాపన చేశారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ , కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ , గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి , సీనియర్ నాయకులు నీరుడి గణేష్ ముదిరాజ్, రాములు గౌడ్, షేక్ చాంద్ పాషా, ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, విద్యా సాగర్ రెడ్డి, ఎస్వియన్ రాజు, రవి శంకర్ నాయక్, కాలే బసవరాజు, తిరుపతి యాదవ్, బుడుగు తిరుపతి రెడ్డి, మంగళరాపు తిరుపతి, దీపక్ కచ్చావా, విజయ్ శర్మ, జనార్ధన్, శివ రాజు, దాసరి కృష్ణ, రేవతి, రమాకాంత్, గిరి, తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులు ఐకమత్యంతో పనిచేయాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**



సిఐటియు అనుబంధ సంఘం సూర్యాపేట జిల్లా బిల్డింగ్ పెయింటర్స్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికలలో జిల్లా అధ్యక్షులు గా కనుకు మార్క్స్, ప్రధాన కార్యదర్శి గా మొండికత్తి లింగయ్య, ఉపాధ్యక్షులు గా శతకోటి వెంకన్న, కోశాధికారి గా కొత్తపల్లి శివ కృష్ణ,పెన్ పహాడ్ మండల అధ్యక్షులు ఎర్కచర్ల అభిరాం ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులు గా నెమ్మది వెంకటేశ్వర్లునుఎన్నుకున్నారు. గురువారం నాడు సూర్యాపేట పట్టణంలోని సిఐటియు కార్యాలయం నందు జరిగిన ఎన్నికలలో పెద్దసంఖ్యలో బిల్డింగ్ పెయింటర్స్ ఓటింగ్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన బిల్డింగ్ పెయింటర్స్ అసోసియేషన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. సిఐటియు ఆధ్వర్యంలో 29 రంగాలలో కార్మిక సంఘాలు పనిచేస్తున్నాయని, కార్మికుల సమస్యలపై సిఐటియు నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. నూతనంగా ఎన్నికైన బిల్డింగ్ పెయింటర్స్ అసోసియేషన్ ద్వారా ప్రతి గ్రామంలో, మండలంలో, పట్టణాలలో కమిటీ లు ఏర్పాటు చేయాలని అన్నారు. అసోసియేషన్ క్రమశిక్షణతో ప్రజాస్వామ్య పద్దతిలో పనిచేయాలని, ప్రతి నెల సమావేశాలు ఏర్పాటు చేసుకుని కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్డింగ్ పెయింటర్స్ కు ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అన్నారు. కార్మికులకు ప్రభుత్వం బైక్ లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులు ఎవరైనా చనిపోయిన సమయంలో యూనియన్ వారికి అండగా నిలవాలని, వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని అన్నారు.

# బిజెపి మండల నూతన అధ్యక్షుడు గా ఇటుకల జాన్ రెడ్డి నియామకం

**మాడుగుల పల్లి అక్షిత ప్రతినిధి :**



మాడుగులపల్లి మండల బిజెపి నూతన అధ్యక్షులుగా చెరువుపల్లి గ్రామానికి చెందిన ఇటికాల జాన్ రెడ్డి నియమితులైనట్టు జిల్లా అధిష్టానం గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జాన్ రెడ్డి మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన గ్రామ బూత్ అధ్యక్షులు, మండల నాయకులు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. చిన్న కార్యకర్త నుండి అధ్యక్షులుగా ఎన్నికైనందుకు సంతోషంగా ఉందని అన్నారు. జిల్లా రాష్ట్ర జాతీయ అధ్యక్షుల సారధ్యంలో బిజెపి పార్టీ బలోపేతం చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

# తాసిల్దార్ సురేష్ ను సన్మానించిన బిఆర్ఎస్ నేతలు

**మాడుగులపల్లి అక్షిత ప్రతినిధి:**



మాడుగులపల్లి మండల నూతన తహసీల్దార్,జాయింట్ సబ్ రిజిస్ట్రార్ గా బాధ్యతలు స్వీకరించిన సురేష్ ను బిఆర్ఎస్ మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మోసిన్ అలీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి గురువారం తహసిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజల రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు మారుతి వెంకట్ రెడ్డి, చింతకాయల సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# వివక్షకు గురైన ప్రజల కోసం పాటుపడిన మహిళ ఫాతిమా షేక్

## బిసి నేత లింగంగౌడ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

దేశంలో మహిళా విద్య కోసం కృషి చేసిన మొదటి తరానికి చెందిన వారిలో ఫాతిమా షేక్ ఒకరని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఆమె 194వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రేపాల శ్రీనివాస్ మాట్లాడుతూ సోదరుని సహాయంతో ఫాతిమా విద్యను అభ్యసించి అణగారిన వర్గాల విద్య కోసం విశేష కృషి చేశారన్నారు. జాజుల మాట్లాడుతు వివక్షతకు, అన్యాయానికి అణిచివేతకు గురైన అన్ని వర్గాల కోసం పాటుపడ్డారన్నారు. మతచాందసవాధులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఆమె పాఠాలు చెప్పేందుకు బయలుదేరే మార్గ మధ్యంలో ఆమెపై పేడ నీళ్లు కుమ్మరించి, దుమ్ము,రాళ్ళు



విసిరినా ఆమె అధైర్య పడకుండా ఒక లక్ష్యం కోసం పనిచేశారన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, దోనేటి శేఖర్, సతీష్, కట్టా అరుణ, సత్యనారాయణరెడ్డి, సంధ్యరాణి, మాధవి ,జ్యోత్న్న, జడ శ్రీనివాస్ శ్రీదేవి స్రవంతి కీర్తి సంజన అనిత గాయత్రి విజ్ఞత రేణుక వెన్నెల అఖిల నరేష్ వెంకన్న పాల్గొన్నారు.

# వీరనారీమణుల ఆధ్వర్యంలో ఘనంగా ఫాతిమా షేక్ జయంతి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

భారతదేశ తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయులు ప్రముఖ సంఘ సంస్కర్త ఫాతిమా షేక్ జయంతి కార్యక్రమాన్ని గురువారం వీరా నాది మనుల వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో సమితి కార్యదర్శి స్పందన నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. కేక్ కట్ చేసిన అనంతరం సమితి అధ్యక్షురాలు ఉపేంద్ర బాయి ప్రధాన కార్యదర్శి జ్యోతి ఉపాధ్యక్షురాలు త్రివేణి గౌరవ సలహాదారులు సుశీల బాయి ముఖ్య అతిథులు రావుల వెంకటేశ్వర్లు బత్తిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఫాతిమా షేక్ సేవలను కొనియాడారు. 1831లో మహారాష్ట్ర పూనేలో జన్మించిన ఫాతిమా షేక్ ఆనాడు పూలే దంపతులతో కలిసి మహిళల విద్య కోసం కృషి చేశారని పేర్కొన్నారు. పూలే దంపతులకు తన దగ్గరే ఆశ్రయం కల్పించి సంఘ సంస్కరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఆమె ఆశలను ఆశయాలను కొనసాగించడమ నిజమైన నివాళి అని ఈ సందర్భంగా వక్తలు కొనియాడుతూ మహిళలు సావిత్రిబాయి పూలే తో పాటు ఫాతిమా షేక్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు కవిత ప్రమీల భవాని కృష్ణవేణి సుజాత ఝాన్సీ అనిత సంధ్య కల్పన జాన్ బీ సుభద్ర అనురాధ నాగేంద్ర విజయ పగిడిపల్లి నాగేశ్వరరావు జావేద్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

మునుగోడు, అక్షిత ప్రతినిధి:



చదువుల తల్లి, భారతీయ సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జన్మదిన వేడుకలను టి.ఎస్.యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో మునుగోడు మండలంలో ఘనంగా నిర్వహించారు. కొంపల్లి కాంప్లెక్స్ పరిధిలోని కొంపల్లి, చీకటి మామిడి, చొల్లేడు మొదలైన పాఠశాలల్లోని మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి గేర నరసింహ గారు మాట్లాడుతూ సావిత్రి భాయి పూలేగారి ఆనాటి శ్రమ ఫలితం గానే, ఈనాడు మహళాలోకం అన్ని రంగాలలో ముందున్నారని , నేటి మహళా లోకం సావిత్రి భాయి గారికి ఎంతగానో ఋణపడి ఉందని, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన చైతన్య మూర్తి సావిత్రి భాయి పూలే అని, వారు శూద్రుల అస్పృశ్యుల, మహిళల హక్కుల కోసం పోరాటం చేశారని, స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలితరం మహిళ ఉద్యమకారిణి అని, భర్త మహాత్మా జ్యోతి రావ్ పూలే అడుగు జాడలలో నడచి బాలికల కోసం తోలి పాఠశాలను పూణె లో ప్రారంభించి బాలిక విద్య ను ఎంతగానో ప్రోత్సాహించారని అన్నారు. ఆ నాటి సమాజం ఆమెపై ఎన్నో భౌతిక దాడులకు పాల్పడినప్పటికి భయపడక, ఎంతో సాహసంతో ఉద్యమాలను నడిపి అందరికి ఆదర్శనీయు లయారని, అదేవిధంగా నేటి మహిళా ఉపాధ్యాయులు వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి చైతన్యంతో విద్యార్థులను తీసిదిద్దడంలో తమదైన పాత్ర పోషించాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి భాయి పూలే గారి జన్మ దినాన్ని రాష్ట్ర మహిళా ఉపాద్యాయ దినోత్సవంగా ప్రకటించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కొంపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటనారాయణ గారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గారు భాలికల కోసం పాఠశాలలను స్థాపించి బాలిక విద్యను ప్రోత్సహించారని, నేటి మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకొని ముందుకు ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 19 మంది మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. వారు విజయలక్ష్మి,నాగమణి, పద్మావతి ,జ్యోతి, విజయలక్ష్మి,యాదమ్మ, అఫిజా బేగం, స్వాతి, శైలజ, ధనలక్ష్మి, చంద్రీక ,శౌరీలు ప్రదీప్, నూర్జహాన్ మరియు జ్ఞానేశ్వరి.) కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పెరిక నరసింహా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, అన్నమేరీ, సీనియర్ నాయకులు సంజీవయ్య బాలరాజ్ మొదలైన వారు పాల్గొన్నారు.

# దొంగలను పట్టుకోవడం కోసం ప్రత్యేక బృందాలు





మునుగోడు,అక్షిత, ప్రతినిధి:

మునుగోడు మండల పరిధిలోని మునుగోడు మరియు వడ్డెరిగూడెం గ్రామలలో నిన్న రాత్రి సమయములో గుర్తు తెలియని దొంగలు నాలుగు ఇండ్ల యొక్క ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి అట్టి ఇండ్లల్లో ఉన్న బంగారు మరియు వెండి ఆభరణాలను మరియు నగధు ను దొంగిలించుకొని పోయినారు. ఇట్టి విషయములో పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోధు చేసి, వెంటనే నేరం జరిగిన స్థలమునకు క్లూస్ టీమ్, డాగ్ స్కాడ్ మరియు ఫింగర్ ప్రింట్ వారిని పిలిపించి పరిశీలించడం జరిగింది. ఇట్టి విషయములో డి.ఎస్.పి శివరాం రెడ్డి, నల్గొండ ఆధ్వర్యంలో పోలీసు వారు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నేరస్తుల కోసం గాలిస్తున్నారు అని మునుగోడు ఎస్సై ఈ రవి తెలిపారు.

# ఘనంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గండూరి ప్రకాష్ జన్మదిన వేడుకలు

సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్ జన్మదిన వేడుకలను గురువారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు వివిధ రకాల పండ్లతో కూడిన ఫ్రూట్ బాక్స్ లను పంపిణీ చేశారు. అత్యవసరసమయంలో రోగులను ఆదుకునేలా రక్తదానం చేశారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్ నివాసం వద్ద బాణా సంచా కాల్చి బారీ కేక్ కట్ చేసి ఆయనకుజన్మదినశుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉండే నాయకులు గండూరి ప్రకాష్ అనికొనియాడారు. పార్టీ రాష్ట్ర నాయకులుగా, సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా గండూరి ప్రవల్లిక ప్రకాష్ దంపతులు విశేష సేవలు అందించారని అన్నారు. గండూరి ప్రీతం జోనా జ్ఞాపకార్థం పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు. నాయకులు గండూరి ప్రకాష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని పుట్టిన రోజులను జరుపుకోవాలని, ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు చక్రహరి నాగరాజు, వల్దాస్ జానీ, మోత్కూరి సందీప్, టైసన్ శ్రీనివాస్,రాచకొండ కృష్ణ,ఎలుగూరి రామ్మూర్తి , నాగేశ్వరరావు, పండు, సాయి, హరీష్, రాజేష్, జలంధర్,సుదర్శన్, అరవింద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బైబిల్ కాలేజీలో ఘనంగా ఫాతిమా షేక్ జన్మదిన వేడుక

అక్షిత ప్రతినిధి ఆర్మూర్ :

ఆర్మూర్,భారతదేశ మొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జన్మదిన వేడుకలను ఆర్మూర్ మండలంలోని గోవింద్ పెట్ లో గల ఇండియా తియోలాజికల్ సెమినరీ బైబిల్ కాలేజ్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాట్లాడుతూ ఫాతిమా షేక, భారత దేశంలో మహిళ విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే,తో కలిసి ఎంతగానో కృషి చేశారని కళాశాల రిజిస్టర్ రెవరెండ్ డాక్టర్ దార్ల అశోక్ దేవచిత్తం, అన్నారు. ఫాతిమా షేక్, ను ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలందరూ దేశ ప్రగతికి మహిళా అభ్యుదయానికి సహకరించాలని ఆర్మూర్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రకాష్, సూచించారు. కళాశాల సీనియర్ లెక్చరర్ అయిన రెవరెండ్ డేవిడ్ రాజు,బైబిల్ కాలేజ్ విద్యార్థులందరూ దేశ ప్రజలందరికీ ఉత్తమ సేవలు చేయవలెనని అందరిని విద్యావంతులుగా చేయుటకు తమ వంతు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్మూర్ మండల్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రెవరెండ్ ప్రకాష్ , లెక్చరర్ రెవరెండ్ డేవిడ్ రాజు, హైదరాబాద్ స్థానిక పిఏసిఎస్ డైరెక్టర్ గంగారాం,బైబిల్ కాలేజ్ విద్యార్థులు ప్రముఖులు పాలు పొందారు.



# కోదాడ పట్టణ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా గోదేశి లక్ష్మణ్

కోదాడ అక్షిత ప్రతినిధి



కోదాడ పట్టణ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా గోదేశీ లక్ష్మన్ను భారతీయ జనతా పార్టీ జిల్లా ఎన్నికల అధికారి నాగు రావు నామాజీ సమక్షంలో నియమించినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఎన్నుకోబడిన గోదేశి లక్ష్మణ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన పెద్దలు జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి కనగాల వెంకట రామయ్య నూనె సులోచన వంగవీటి శ్రీనివాస్ రావు కనగాల నారాయణ బొలిశెట్టి కృష్ణయ్య యాద రమేష్ అక్కిరాజు యశ్వంత్ సాతులూరి హనుమంతరావు నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపినారు నాపై నమ్మకం ఉంచి టౌన్ అధ్యక్షుడు గా ఎన్నుకున్నందుకు నా వంతు కృషిగా పార్టీని బలోపేతం చేసి వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేయటానికి కృషి చేస్తానని తెలిపారు

# మార్కు రాజకీయాలు ప్రజలపాలిట శాపంగా మారాయి






**వరంగల్, అక్షిత బ్యూరో:**

గతప్రభుత్వం శంకుస్థాపన చేసిన పనులను ఈ ప్రభుత్వం పూర్తి చేయకపోవడం ప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రజా ధనం వృధా చేయడం శాపంగా మారిందిమంత్రి వర్య ప్రత్యేక దృష్టి పెట్టండిప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు గత ప్రభుత్వాలు శంకుస్థాపన చేసిన ఆస్తులు పట్టించు కోకపోవడం పై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు గత 10 ఏళ్ల క్రితం 2016 సంవత్సరంలో ఇప్పుడు మంత్రిగా ఉన్నటువంటి వరంగల్ అప్పటి తూర్పు శాసనసభ్యులు కొండ సురేఖ కోట్ల రూపాయల వ్యయంతో మైనారిటీ షాది ఖానాగా దేశాయిపేట 12 వ డివిజన్ లో పనులు



ప్రారంభించిన విషయం తెలిసినదే కానీ 2018 ఎన్నికల్లో వారు ఓటమి చెందగా అప్పుడు మేయర్ గా ఉన్న వ్యక్తి తూర్పు శాసనసభ్యునిగా గెలిచినటువంటి నన్నపునేని నరేందర్ ఆ కట్టడాన్ని 2022 సంవత్సరంలో మైనారిటీ సంక్షేమ బాలికల హాస్టల్ గా మారుస్తున్నట్టు పెద్ద ఎత్తున అధికారులను ప్రభుత్వాన్ని మైనారిటీ పెద్దలను జీవోలు తీసుకువచ్చి హాసనుపర్తి, భీమారంలో అద్దె భవనాల్లో నడుస్తున్న అసంపూర్ణ సౌకర్యాలతో ఉంటున్నటువంటి బాలికల హాస్టల్ లను ప్రారంభించారు. కానీ 2023 లో వచ్చిన సాధారణ ఎన్నికల్లో నన్నపునేని నరేందర్ ఓటమి చెంది మరి మైనారిటీ షాదీఖానగా ప్రారంభించిన టువంటి అప్పటి ఎమ్మెల్యే కొండ సురేఖ ఇప్పుడు మంత్రిగా ఉన్నారు కానీ ఎన్నికలు గడిచి సంవత్సరం అయిపోయినా ఇపుడు మంత్రి గా కోడ్ ఉన్నత పదవి సాధించిన ఎమ్మెల్యే అయ్యి కూడా కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు వెచ్చించి ఎంతో గొప్ప ఉద్దేశంతో ప్రారంభించిన మైనారిటీ గురుకుల బాలికల హాస్టల్ ప్రారంభించకపోవడం పట్ల స్థానిక ప్రజలు ఆవేదన చెందుతూ ఈ కట్టడం కోట్లు వెచ్చించి ఇక్కడ ఎంతో ప్రసిద్ధిగాంచిన రంకులమ్మ గుట్ట ను కొలిచి మరి ఏ విధమైనటువంటి ప్రభుత్వ అవసరానికి ఉపయోగించుకోకపోవడం పట్ల తీవ్ర ఆందోళన గురవుతున్నారు ప్రభుత్వాలు మారినప్పుడల్లా గత ప్రభుత్వాలలో జరిగినటువంటి అభివృద్ధిని కొంటుపడేసి తమ మార్కు రాజకీయాల కోసం ప్రజాధనాన్ని వృధా చేయడం పట్ల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా మంత్రి బాలికల వసతిగృహ ఏర్పాటుకు అలాగే ఇంకా మిగిలి ఉండే ప్రాంతాన్ని ప్రభుత్వ సంక్షేమం ప్రభుత్వ కార్యాలయం లేదా పోలీస్ స్టేషన్ వంటి వాటికి ఉపయోగించేలా ఈ భారీ కట్టడాన్ని వెలుగులోకి తీసుకురావాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## రజక భవనం భూమిపూజ

అలాగే 2014 జనవరి 26న అప్పటి బీసీ సంక్షేమ శాఖ మంత్రి బసవరాజ్ సారయ్య ప్రస్తుత ఎమ్మెల్సీ శాతవాహన రజక సంఘం పేరిట రజకులకు కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు భూమి పూజ చేశారు కానీ నేటి వరకు అది పిల్లర్లుగానే మిగిలిపోయింది 2015 వ సంవత్సరంలో ఇప్పటి మంత్రి అప్పటి శాసనసభ్యురాలు కొండ సురేఖ శాదీఖానా నిర్మిస్తున్న క్రమంలో వీటికి కూడా పిల్లర్లు వేయించి భవనం పూర్తి చేస్తామని చెప్పడం తదనంతరం జరిగిన ఎన్నికల్లో వారు ఓటమి చెంది నన్నపనేని నరేందర్ ఎమ్మెల్యే కావడం మరి 2018 నుంచి 23 వరకు ఏ విధమైనటువంటి కట్టడాన్ని ఇక్కడ పూర్తి చేయలేదు పదేళ్లు దాటినప్పటికీ ఈ కట్టడాన్ని పూర్తి చేయకపోవడం పట్ల రజకులు తీవ్ర ఆందోళన గురవుతున్నారు ఎంతో కష్టపడి వేయ ప్రయాసలకోర్చి ఎమ్మెల్యేలు మంత్రుల దగ్గరికి తిరిగినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ప్రజల నోట్లో ఈ రకమైనటువంటి మట్టి కొట్టడం సరైన చర్యలు కావని స్థానిక కుల సంఘం పెద్దలు భావిస్తున్నారు.ఇటీవల వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అధికారులతో రివ్యూ నిర్వహించిన క్రమంలో కుల సంఘ భవనాలు గతంలో మధ్యలో ఆగిపోయిన కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని సమావేశం నిర్వహించినట్లు వరంగల్ తూర్పులో కూడా మధ్యలో గత ప్రభుత్వాలు ప్రారంభించి పూర్తి చేయనటువంటి పనులను తూర్పు నియోజకవర్గం లో కూడా ఇటువంటి కట్టడాలు పూర్తి చేసి వాటిని పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిగా ఉన్నటువంటి కొండా సురేఖ దీనిపట్ల ప్రత్యేక చొరవ చూపి వీటిని వెలుగులోకి తీసుకురావాలని వరంగల్ తూర్పు ప్రజలు మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల విద్యార్థులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.

# కొమ్మూరి యువసేన వాలీబాల్ టోర్నమెంట్



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

సంక్రాంతి పండగ సందర్భంగామండలంలోని అయినాపూర్ గ్రామం జడ్పి హెచ్ ఎస్ హైస్కూల్లో జనవరి 15 16 తేదీల్లో కొమ్మూరి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జనగామ నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా హాజరయ్యి వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతం చేయాలని గ్రామ తాజా మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, ఆధ్వర్యంలో ఈరోజు డిసిసి అధ్యక్షుడు జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి కి ఇన్విటేషన్ ఇచ్చి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు దండు నరసింహులు,కర్రొల్ల రాజు, ఉల్లంపల్లిస్వామి, కొమ్ము రాములు, ఏర్పుల గోపాల్,ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేద ప్రజలకు వరం

**కొమురవెల్లి అక్షత న్యూస్:**

బాధిత కుటుంబ సభ్యునికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల మహేష్ కొమురవెల్లి మండలం తపాస్ పల్లి గ్రామానికి చెందిన ఎల్ల రామచంద్రం గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూర్కైన 31500/- రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బాధిత కుటుంబ సభ్యునికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉండి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుకు సహాయ సహకారాలు అందించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు , జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.వారి వెంట సున్నం శ్రీనివాస్ ఉన్నారు.



# వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలి

## అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్, ఎడిషినల్ యస్పి



సూర్యాపేట అక్షిత బ్యూరో

ప్రమాదాల బారిన పడకుండా ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ సూచించారు. నిర్లక్ష్యం బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించకుని జిల్లా పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. శిరస్త్రాణం ధరించాల్సిన ఆవశ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన ఈ ర్యాలీని గవర్నమెంట్ మెడికల్ కళాశాల కూడలి ఎన్టీఆర్ పార్క్ దగ్గర బైక్ ర్యాలి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సదర్భంగా మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయాలలో విలువైన నిండు ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అతివేగంగా వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలిగిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు.రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని, దీనిని కనీస బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఎదుటివారి వల్ల ప్రమాదాలకు గురైన సందర్భాలలోనూ హెల్మెట్ ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుతుందని గుర్తు చేశారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ నిబధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు. హెల్మెట్ల వినియోగం అత్యావశ్యకం, సురక్షితం అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రమాదాలను నిలువరించేందుకు ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హితవు పలికారు. ఈ సదర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం ధరించాల్సిన అవశ్యకతను తెలియజేస్తూ, సూర్యాపేట టూవిలర్స్ అసోసియేషన్ వారు అందజేసిన హెల్మెట్ లు కలేక్టర్ అందజేశారు. హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వారిని అభినందించారు. అనంతరం ర్యాలీ ప్రాధాన వీధులగుండా ర్యాలీ నిర్వహించారు.

కార్యక్రమంలో ఎడిషనల్ యస్పి నాగేశ్వరరావు ఆర్ టిఓ సురెష్ యస్ .జయప్రకాష్ రెడ్డి ఎ.ఆధిత్య ,ఎయమ్విఐలు , సిబ్బంది పాల్గొన్నారు.

# కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు అభినందనీయం

## యువత కత్రం శ్రీకాంత్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి





కోదాడ అక్షిత ప్రతినిధి

క్రీడాకారులను ప్రోత్సహిస్తూ యువతలో క్రీడాస్ఫూర్తిని నింపేందుకు కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, టి పిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు,మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల లు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని కటకమ్మ గూడెం బైపాస్ రోడ్డులో గల మైదానంలో కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కత్రం ప్రీమియర్ లీగ్ 3 పోటీలను డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, ట్రస్ట్ అధ్యక్షులు కత్రం శ్రీకాంత్ రెడ్డి, తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. గత మూడు సంవత్సరాలుగా శ్రీకాంత్ రెడ్డి తన సొంత ఖర్చులతో కోదాడ నియోజకవర్గంలో క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తున్నందుకు గాను వారిని ప్రత్యేకంగా అభినందించారు. యువత విద్యతోపాటు క్రీడ రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కత్రం కిరణ్ కుమార్ రెడ్డి, ముడియాల సత్యనారాయణ రెడ్డి, వేనేపల్లి నరేష్ రావు, ముడియాల బాబి,మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ఎర్నేని బాబు, పైడిమర్రి సత్తిబాబు, ఉమా శ్రీనివాసరెడ్డి, బాల్ రెడ్డి,ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, దేగ శ్రీధర్, ముత్తవరపు రామారావు, ఈదుల కృష్ణయ్య, పట్టాభి రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి సమయ పాలన పాటించాలి

## డి ఏం,హెచ్,ఓ సాంబశివరావు

వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మేడపెల్లి, నల్లబెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పర్యటించి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు సాధారణంగా చలికాలంలో చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలు ముక్కు కారడము, అస్తమ, శ్వాస కోస వ్యాధులు, హార్ట్ ఎటాక్స్ ,చర్మ సంబంధిత వ్యాధుల గురించి ఎక్కువగా వచ్చే అవకాశము ఉంటుంది. కాబట్టి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పిల్లలకు, వృద్ధులకు షెటర్స్, గ్లౌజెస్ ,దుప్పట్లు నిండుగా కప్పుకొని చలికి గురి కాకుండా ఉండాలని కోరినారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ ఆచార్య, డెమో అనిల్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.



# కస్తూరిబా పాఠశాల ఆకస్మిక తనిఖీ

## డిఈఓ బీ.బిక్షపతి



**మునుగోడు,అక్షిత ప్రతినిధి:**

కస్తూర్బా బాలికల పాఠశాలను గురువారం మునుగోడు మండల కేంద్రంలో ని చండూర్ రోడ్డు గల ఇంటర్మీడియట్ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి డిఈవో బీ. బిక్షపతి ఆకస్మికతనికీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచిర్యాంకులు సాధించాలని అన్నారు. అనంతరం రికార్డులను, కూరగాయలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో.ప్రత్యేక అధికారినీ పుష్పలత, వసంత, ధనమ్మ, స్వాతి,మయూరి,రేణుక, భాగ్యమ్మ, నాగమణి, రాధ, భారతి, సబిత, ప్రసన్న, అనిత, తదితరులు, పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన హెూంగార్డ్‌ను సత్కరించిన సిపి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

సుధీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హెూంగార్డ్ విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన హెూం గార్డ్ పురుషోత్తంను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ గురువారం క్యాంప్ కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్ లో ఆరోగ్య పట్ల శ్రద్ద వహించాలని సిపి పదవి విరమణ చేసిన హెూం గార్డ్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీ నాగయ్య, ఆర్. ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులుగా విద్యార్థులు

వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ నగరంలోని కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభా నైపుణ్యాలను వెలికితీయడానికి, అదేవిధంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించడానికి వారి స్థాయికి అనుగుణంగా వివిధ రకాల విద్యార్థులను అవగాహన చేసుకుని వారిలో జ్ఞానాన్ని పెంపొందించడానికి ఉపాధ్యాయులు పడే శ్రమ విద్యార్థులకు తెలిసే విధంగా పదవ తరగతి విద్యార్థుల ఉపాధ్యాయులుగా మారి 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు అన్ని సబ్జెక్టులలో బోధన చేయడం జరిగింది. విద్యార్థులు డిఈఓ గా, ఎంఈఓ గా, హెడ్మాస్టర్ గా సబ్జెక్టు ఉపాధ్యాయులుగా మారి అద్భుతమైన ప్రతిభను కనబరచారు. ఈ సందర్భంగా ఇన్చార్జి హెడ్మాస్టర్ పుట్టా రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో కూడా నిజంగా అద్భుతమైన ప్రతిబా దాగి ఉన్నదని ఇది అలాగే కొనసాగించాలని ఉపాధ్యాయులుగా పనిచేసిన విద్యార్థులు అందర్నీ కూడా అభినందించారు. విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు రాజమౌళి, కొంగ శ్రీనివాస్, శ్రీ వాణి, పోగు అశోక్, తిలక్, శైలజ వెంకటరమణ,శేషాచారి, కరుణ కుమారి, ప్రగత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వయో పరిమితి పెంచడం నిరుద్యోగులకు భారం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వ ఉద్యోగుల వయో పరిమితి పెంచడం నిరుద్యోగులకు భారమని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవినాయక్, మల్లం మహేష్ కోరారు. గురువారం మిర్యాలగూడ డీవైఎఫ్ఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగుల వయో పరిమితి పెంచడం వలన నిరుద్యోగం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను అమలుపరచి ఉద్యోగ నోటికేషన్ ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగులకు రిటైర్మెంట్ మరింత కాలం పొడిగించడం సరికాదన్నారు. దేశం,రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అర్హులైన నిరుద్యోగులందరికీ నెలకు 5 వేలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలను అమలు చేస్తామని ప్రకటించారు. అందులో యువ వికాసం పేరుతో గ్యారంటీ ప్రకటించి సంవత్సరం పూర్తయినా కూడా పూర్తి స్థాయిలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశం, రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల వయో పరిమితి పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పతాని శ్రీను,జిల్లా కమిటీ సభ్యులు గూడ నాగేంద్ర ప్రసాద్,పట్టణ కార్యదర్శి పల్లా భిక్షం పాల్గొన్నారు.

# సి సి రోడ్ల నిర్మాణంకి ఎమ్మెల్యే గాంధీ , కార్పొరేటర్ శ్రీకాంత్‌లచే శంఖుస్థాపన..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ విలేజ్, హెచ్. ఎం. టి స్వర్ణపూరి కాలనీ ,కృషి నగర్ కాలనీ లో రూ.1.12.00 ఒక్క కోటి పన్నెండు లక్షల రూపాయల అంచనావ్యపి.ఎ.సియం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు పిఎసి చైర్మన్ అరికేపూడి గాంధీ ,మియాపూర్ డివిజన్ నాయకులతో కలిసి పాల్గొని శంకుస్థాపన చేసిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ పి.ఎ.సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... మియాపూర్ డివిజన్ అభివృద్దే ధ్యేయంగా మియాపూర్ డివిజన్లో 1.12 ఒక్క కోటి పన్నెండు లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, వివిధ కాలనీల వాసులకు ఉపశమనం లభించింది అని, కాలనీల మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని, సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని



ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో మియాపూర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని ,సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత , సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూకట్ పల్లి డివిజన్ పార్ట్ (121) బిజెపి నూతన అధ్యక్షులుగా బాలు యాదవ్ నియామకం.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి డివిజన్ 121 అధ్యక్షులుగా బాలు యాదవ్ ను డివిజన్ బిజెపి సభ్యుల అభిప్రాయం మేరకు అధ్యక్షులుగా నియమించి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాలు యాదవ్ మాట్లాడుతూ నా అధ్యక్ష పదవికి సహకరించిన జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి,శేర్లింగంపల్లి బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, నరేందర్ రెడ్డి,నగేష్ సిహెచ్ మురలీకృష్ణ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మణిభూషణ్, భూపాల్ రెడ్డి,పాశం శ్రీకాంత్ యాదవ్, విజయ్, రవి కుమార్, పవన్ యాదవ్,జ్యోతి,రమేష్,క్రియాశీల సభ్యులకు, పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు చెప్తున్నా అన్నారు.డివిజన్ అధ్యక్షునిగ అందరి సహకారం తీసుకుని బాధ్యతయుతంగా పార్టీని అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తానని అన్నారు..

